WWW.KALAMNIGHA.COM

కలం నిఘా
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శుక్రవారం 9 ఆగస్టు 2024

సంపుటి: 14, సంచిక: 126, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## వయనాడ్‌లో రేపు..
# ప్రధాని పర్యటన

417కు చేరిన మృతుల సంఖ్య
కేంద్రం హెచ్చరికలను బేఖాతరు చేసిన ప్రభుత్వం
హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు



2

## బుద్ధదేవ్ భట్టాచార్య
# కన్నుమూత

**పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి**



కోల్‌కతా,ఆగస్ట్ 8(నిఘా న్యూస్) పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు శిఖరం బుద్ధదేవ్ భట్టాచార్జీ (80) తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా -వివరాలు2లో

## రాజ్యాంగేతర శక్తులుగా...
# రేవంత్ సోదరులు

**తెలంగాణకు పెట్టుబడులపై బిఆర్ఎస్ విష ప్రచారం**

- ఓడిన నైరాశ్యంలో బిఆర్ఎస్ నేతల విమర్శలు
- కొండల్ రెడ్డి ఆస్ట్రేలియా టూర్ అధికార పర్యటన కాదు
- అమెరికాలో మరో సోదరుడికి స్వచ్ఛబయో కంపెనీ
- తెలంగాణలో పెట్టుబడులు పెడితే తప్పేంటి
- బిఆర్ఎస్‌పై ఎదురుదాడికి దిగిన కాంగ్రెస్ నేత సంపత్
- కాగా సోదరుల సంస్థల పేరుతో బ్లాక్ మనీని వైట్ మనీగా మారుస్తున్న రేవంత్
- రియల్టర్లను బెదిరించి వసూళ్లు చేస్తున్నారని బాల్క సుమన్ ఆరోపణలు





హైదరాబాద్ ఆగస్ట్ 8(నిఘా న్యూస్) సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనపై బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, క్రిశాంక్ చేసిన వ్యాఖ్యలను ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తిప్పి కొట్టారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ 'బాల్క సుమన్, క్రిశాంక్‌లు కేటీఆర్‌కు విరుద్ధంగా మాట్లాడుతున్నారు. కేటీఆర్‌కు సుమన్, క్రిశాంక్ మధ్య చెడినట్లుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన విజయవంతం కావాలని కేటీఆర్ కోరుకున్నారని తెలిపారు. ఓడిపోయిన నైరాశ్యంలో బీఆర్ఎస్ నేతలు ఏం మాట్లాడు తున్నారో అర్థం కావట్లేదని మండిపడ్డారు. తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారన్నారు. పెట్టుబడుల కోసమే సీఎం, మంత్రులు అమెరికా వెళ్లారన్నారు. ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన కుటుంబంపై కొందరు విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్లో రేవంత్ రెడ్డి రివ్యూ మీటింగ్ జరిగేటప్పుడు కాంగ్రెస్ ఇంచార్జిగా తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించారని తెలిపారు. కొండల్ రెడ్డి ఆస్ట్రేలియా టూర్ అధికారిక పర్యటన కాదని స్పష్టం చేశారు. ఇంకో సోదరుడుకి అమెరికాలో స్వచ్ బయో కంపెనీ ఉందని, దానిద్వారా తెలంగాణలో పెట్టుబడులు పెడితే తప్పేంటి దాని మీద ఎందుకు రాజకీయం చేస్తున్నారు అని నిలదీశారు. పది సంవత్సరాలలో కేసీఆర్ కుటుంబం మొత్తం తెలంగాణలో విస్తరించారన్నారు. రేవంత్ రెడ్డి ఎనిమిది నెలలలో కుటుంబాన్ని ఎక్కడ చూపించలేదని తెలిపారు. శ్రీరాముడి కల్యాణానికి భద్రాచలం ఆయన మనుమడు తలంబ్రాలు -వివరాలు2లో



## ప్రజల భాగస్వామ్యంతో...
# త్వరలో జన్మభూమి 2

**పార్టీ కోసం కష్టపడ్డవారికే నామినేటెడ్ పదవులు**
**వంద రూపాయలతో సభ్యత్వ నమోదు**
**వైసిపి ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని నిర్ణయం**
**పోలవరం, అమరావతి నిర్మాణాలపై చర్చ**
**పొలిట్ బ్యూరో సమావేశంలో కీలక నిర్ణయాలు**

అమరావతి ఆగస్ట్ 8(నిఘా న్యూస్) టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు.కార్యకర్తలకు నామినేటెడ్ పదవులిచ్చి వారికి సముచిత స్థానం కల్పించాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించిందన్నారు.. పార్టీ కోసం పని చేసిన నేతలు కార్యకర్తలను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కోసం పని చేసినవారి జాబితా ఇప్పటికే పార్టీ వద్ద ఉంది. పార్టీ బలోపేతం కోసం పని చేసిన కార్యకర్తలకు మంచి స్థానం కల్పించే దిశగా కసరత్తు చేస్తున్నాం. సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నాం అన్నారు.ఇక, పోలవరం, అమరావతి నిర్మాణాలపై చర్చ జరిగింది. ఈ రెండు ప్రాజెక్టులను గత ప్రభుత్వం విధ్వంసం చేసింది. నదుల -వివరాలు2లో

## నోరు తెరిస్తే...
# ప్రతిపక్ష హెూదా పోతుంది

**బిఆర్ఎస్ నేతలను హెచ్చరించిన మంత్రి పొంగులేటి**
**సీతారామ ప్రాజెక్టు పేరుతో పేదోడి సొమ్మును పంచుకున్న నేతలు**
**నెలాఖరు కల్లా 4.5 లక్షల ఇల్లు ప్రారంభిస్తాం**
**కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం**

సత్తుపల్లి ఆగస్టు 8(నిఘా న్యూస్) ఎన్నికల సమయంలోనే చెప్పాం కాంగ్రెస్ వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రాష్ట్రంలో ధరణితో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ధరణి శాశ్వతంగా తుది ముట్టించాలని రాష్ట్ర రెవిన్యూ అండ్ సమాచార శాఖ మంత్రి -వివరాలు2లో



# సోమేశ్‌కు బిగుస్తున్న ఉచ్చు

**జిఎస్టీ కుంభకోణంలో సిఐడి దూకుడు**
**నోటీసులు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం**

హైదరాబాద్ ఆగస్ట్ 8(నిఘా న్యూస్) జిఎస్టీ కుంభకోణంలో సిఐడి అధికారులు దూకుడు పెంచారు. జిఎస్టి కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌తో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరికి నోటీసులు ఇచ్చేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. కొద్ది రోజుల్లోనే వీరికి నోటీసులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మొదట ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు -వివరాలు2లో



## గంటల వ్యవధిలోనే...
# ఇక చెక్కుల క్లియరెన్స్

**ఆర్బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి**

ముంబై ఆగస్ట్ 8(నిఘా న్యూస్) డిజిటల్ యుగంలోనూ బ్యాంకింగ్ సేవల్లో ఏదైనా ఆలస్యం అవుతోందీ అంటే అది చెక్కుల క్లియరెన్సే అని చెప్ప తప్పదు. ఎవరైనా తమ పేరు మీద చెక్కు ఇస్తే దాన్ని నగదు రూపంలో మార్చుకోవడానికి ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇతర మార్గాల్లో సత్వరమే నగదు లభిస్తున్న ఈ రోజుల్లో చెక్కులు మాత్రం రోజుల గడువు తీసుకుంటున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దీనిపై దృష్టిసారించింది. కొన్ని గంటల్లోనే చెక్కు -వివరాలు2లో





## చిత్తూరు, శ్రీకాకుళంలో
# ఏనుగుల బీభత్సం

**కుంకీ ఏనుగులను పంపి నిలువరించండి**
**కర్నాటక మంత్రికి పవన్ విజ్ఞప్తి**

బెంగుళూరు ఆగస్ట్ 8(నిఘా న్యూస్) చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలో ఏనుగుల బీభత్సం సృష్టించి, ఆస్థి, ప్రాణ నష్టం చేస్తున్న క్రమంలో ఏనుగుల మందలను తరిమేందుకు, -వివరాలు2లో

## కూలిపోయే గోడలు కట్టి...
# బురద జల్లే ప్రయత్నమా!

**మేడిగడ్డ సుంకిశాల పాపం బిఆర్ఎస్‌దే**
**భారాస హయాంలోనే సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలింది**
**విద్యుత్ ఉన్నతాధికారులతో భట్టి సమీక్ష**



హైదరాబాద్ ఆగస్ట్ 8(నిఘా న్యూస్) మేడిగడ్డ ప్రాజెక్టుతోపాటు సుంకిశాల పాపం కూడా గత భారాస పాలకులదే నని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆరోపించారు. ఆ నెపం వేరొకరి మీద వేయడం దారుణమని విమర్శించారు. నాసికరమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో భారాస హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందన్నారు. భారాస కాలం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని ఆరోపించారు. కూలిపోయే గోడలు కట్టి.. మరొకరిపై బురద జల్లే ప్రయత్నం -వివరాలు2లో

# స్పీకర్ హక్కులను హరిస్తున్న కేంద్రం

**లోక్ సభలో అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యలు**
**ధీటుగా తిప్పికొట్టిన హెూంమంత్రి అమిత్ షా**

2



## వ్యవసాయంలో...
## డ్రోన్ల వినియోగాన్ని
# పెంచాలి

**వరద ప్రభావిత రైతులకు 36 కోట్ల ఇన్ పుట్ సబ్సీడీ**
**ఉద్యాన పంటల ఉత్పత్తి పెరిగేలా చర్యలు**
**వ్యవసాయ అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

అమరావతి ఆగస్ట్ 8(నిఘా న్యూస్) రాష్ట్రంలో విత్తనాల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలో సాగవుతున్న -వివరాలు2లో

## పెట్టుబడుల వేటలో...
# రేవంత్ చర్చలు ఫలవంతం

**పలు కంపెనీలు పెట్టుబడులకు సిద్ధం**



హైదరాబాద్ ఆగస్ట్ 8 (నిఘా న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన పెట్టుబడులన్నీ బోగస్ అంటూ ప్రచారం జరగడాన్ని ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ తీవ్రంగా ఖండిరచారు. మొన్న, నిన్న చేసిన కొన్ని పెట్టుబడుల ప్రకటనలు బోగస్ అని వార్తలు వెల్లువెత్తిన నేపథ్యంలో జయేశ్ రంజన్ వీడియో ద్వారా వివరణ ఇచ్చారు. తెలంగాణకు పెట్టుబడులన్నీ వాస్తవమే అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అమెరికాలో చేస్తున్న మీటింగుల విశ్వసనీయత మీద తెలంగాణ ప్రజలకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదని తెలిపారు. అన్ని విషయాలు చెక్ చేసిన తర్వాతే మీటింగ్‌లు చేస్తున్నామని జయేష్ రంజన్ వీడియోలో స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్క్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో తమ సంస్థను నెలకొల్పేందుకు సిద్ధమైంది. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో -వివరాలు2లో

### బుద్ధదేవ్ భట్టాచార్య
# కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

శ్వాసకోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన కోల్‌కతాలోని తన నివాసంలో కన్నుమూశారు. గతేడాది న్యుమోనియా సోకడంపాటు పలు అనారోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో తరుచూ ఆస్పత్రికి వెళ్లి వస్తుండేవారు. అయితే గురువారం ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు లోన్కెన బుద్ధదేవ్ మృతిచెందారు. పెద్దాయన ఇకలేరన్న వార్తతో కుటుంబ సభ్యులు, అభిమానులు, సీపీఎం కార్యకర్తలు, నేతలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. తుదిశ్వాస కూడా విడిచారు. సాధారణ కార్యకర్తతో మొదల్కెన ఆయన జీవితం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే వరకూ వెళ్లింది. రెండు దఫాలుగా సీఎంగా పనిచేసిన భట్టాచార్జీ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. జ్యోతిబసు తర్వాత రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఈయన పేరు ఎక్కువగా వినిపించేది. 34 ఏళ్ల పాటు పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్ట్ పాలన సాగగా ఇందులో బుద్ధదేవ్ పాత్ర కీలకం. మమతాబెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం సాధించినప్పుడు 2011 ఎన్నికల్లో భట్టాచార్జీ సీపీఎంకు అన్నీ తాన్కె ముందుకు నడిపించారు. ఈయన హయాంలో జరిగిన సింగూర్ టాటా నానో వివాదం, నందిగ్రామ్ హింస ఎప్పటికీ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరని చెబుతుంటారు. ఇది లా ఉంటే జనవరి 2022లో నాటి కేంద్ర మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను అందించగా అవార్డును తిరస్కరించారు. ఆయన మృతికి కమ్యూనిస్ట్ నేతలు సతాపం ప్రకటించారు.

### పెట్టుబడుల వేటలో...
# రేవంత్ చర్చలు ఫలవంతం

మొదటి పేజీ తరువాయి

ఈ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు డెన్నిస్ హెూవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడిరచారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛా÷%–%ల్గం÷స్ స్కాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్, ఆపిల్ సంస్థ హెడ్ క్వార్టర్ ఆపిల్ పార్క్ వెళ్లనున్నారు. ఆపిల్ మ్యానిఫాక్చర్ టీమ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ కానున్నారు. ట్రినేట్ కంపెనీ సీఈఓతో చర్చించనున్నారు. ఆరమ్ గ్రూప్ ఆఫ్ కంపెనీతో భేటీ అయి హైదరాబాద్‌లో ఆ కంపెనీ డేటా సెంటర్స్ విస్తరణ కోసం చర్చలు నిర్వహించనున్నారు. పలువురు టెక్ కంపెనీల ప్రతినిధులతో లంచ్ విరీటింగ్‌లో పాల్గొననున్నారు. అంగెన్ సంస్థ సీనియర్ లీడర్‌షిప్‌తో పెట్టుబడులపై చర్చలు నిర్వహించ నున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల సంస్థ రెనేశాస్ తో, మ్యానిఫాక్చర్ సంస్థ అమాట్‌తో ఇన్వెస్ట్‌మెంట్‌పై చర్చలు నిర్వహించనున్నారు. పలు బిజినెస్ సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశంలో రేవంత్ పాల్గొననున్నారు. అలాగే బుధవారం ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో చర్చలు సఫలం కానున్నాయి. ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, స్కిల్ యూనివర్సిటీ, ప్రజారోగ్య రంగాల్లో సహకారం అందించడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీకి నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 400 కోట్లు పెట్టుబడితో ఇన్జెక్టబుల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించేలా వివింట్ సంస్థ కృషి చేస్తామని తెలిపింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఇన్నోవేషన్ డెవలప్మెంట్ కోసం కార్నింగ్ కంపెనీ సహకరిస్తామని తెలిపింది. అంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగంలో సహకారం కోసం కార్నింగ్ కంపెనీతో తెలంగాణ సర్కార్ ఎంఓయూ కుదుర్చుకుంది.

## స్పీకర్ హక్కులను హరిస్తున్న కేంద్రం

**న్యూఢిల్లీ ఆగస్ట్ 8(నిఘా న్యూస్)** సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ పార్లమెంట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హక్కులను కాలరాస్తున్నారని, ఆయన కోసం ప్రతిపక్షాలు పోరాడాల్సి వస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా అఖిలేష్ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ‘విరీ హక్కులు, మా హక్కులను హరించివేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి విరీరే న్యాయమూర్తి. కానీ విరీ హక్కులు హరించివేస్తున్నారని నేను విన్నాను. విరీ కోసం మేము పోరాడాలని అన్నారు. అఖిలేశ్ యాదవ్ చేసిన ఈ వ్యాఖ్యలపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కౌంటర్లు ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు స్పీకర్‌ను అవమానించడమేనని, స్పీకర్ హక్కులు ప్రతిపక్షానికి చెందినవి కావని ఆయన వ్యాఖ్యానించారు. స్పీకర్ హక్కులు సభ మొత్తానికి చెందుతాయని, ఈ విధంగా మాట్లాడడం సరికాదని అన్నారు. స్పీకర్ హక్కుల పరిరక్షించేది తమరు కాదని అమిత్ షా సెట్కెర్లు వేశారు. కాగా ఈ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా కూడా స్పందించారు. తనపైనా, సభలోని ఇతర సభ్యులు ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, తాను ఇదే కోరుకుంటున్నానని అన్నారు. స్పీకర్ స్థానంపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయకూడదని వ్యాఖ్యానించారు. ఇండియా కూటమి పక్షాల నిరసన మధ్య కేంద్రప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును లోక్‌సభలో మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజం మెచ్చుకునేదిగా ఉందన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సరిగ్గా రూపొందించ లేదన్నారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఏ అధికరణకు వ్యతిరేకంగా లేదన్నారు. రాజకీయ కారణాలతో బిల్లు తీసుకొచ్చారని విపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కిరణ్ రిజిజు సభలో స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో న్యాయం అందరికీ ఒకేలా ఉండాలన్నారు. మతాలవారీ న్యాయం ఉండదన్నారు.

### గంటల వ్యవధిలోనే
# ఇక చెక్కుల క్లియరెన్స్

మొదటి పేజీ తరువాయి

క్లియరెన్స్ జరిగేలా సంబంధిత పక్రియలో కీలక మార్పును ప్రకటించింది. ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సవిరీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా చెక్కులకు సంబంధించి ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ ప్రకటన చేశారు. చెక్కుల క్లియరెన్సుకు ప్రస్తుతం టీ%–%1 విధానం అమలవుతోందని చెప్పారు. దీన్ని కొన్ని గంటలకు తగ్గించా లనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ప్రస్తుతం అవలంబిస్తున్న చెక్ ట్రంకేషన్ సిస్టమ్ విధానంలో మార్పులు చేయనున్నారు. బ్యాచ్‌ల వారీగా ప్రాసెసింగ్ కాకుండా, ఇకపై ’ఆన్ రియల్కెజేషన్ సెటిల్‌మెంట్’ విధానాన్ని అవలం బించనున్నట్లు చెప్పారు. బ్యాంకు పని గంటల్లో చెక్కును స్కాన్ చేసి, ప్రజెంట్ చేసి, కొన్ని గంటల్లోనే పాస్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. దీనివల్ల కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ పూర్తవుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలను త్వరలో జారీ చేయనున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడిరచారు. వినియోగదారుల బ్యాంకింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# ప్రజల భాగస్వామ్యంతో త్వరలో జన్మభూమి 2

మొదటి పేజీ తరువాయి

అనుసంధానం ద్వారా రాష్ట్రానికి జరిగే మేలు గురించి చర్చించాం. కేంద్రం అందించిన సాయంపై పొలిట్ బ్యూరో హర్షం వ్యక్తం చేసిందన్నారు. మరోవైపు.. టీడీపీ హయాంలో పెండిరగులో ఉన్న నీరు%–%చెట్టు బిల్లుల చెల్లింపులపై చర్చించామన్నారు పల్లా శ్రీనివాస్ రావు.వైసీపీ చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే అంశం విరీద మాట్లాడుకున్నామని వెల్లడిరచారు. వైసీపీ ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొడతామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రాజధాని, పోలవరం నిర్మాణం, నామినేటెడ్ పోస్టులు, నదుల అనుసంధానంపై చర్చించామని పల్లా శ్రీనివాసరావు వెల్లడిరచారు. నీరు, చెట్టు బిల్లులపై చంద్రబాబు ఆరా తీశారని చెప్పారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించిన టీడీపీ నాయకులు, ప్రజలకు పొలిట్ బ్యూరో తరఫున ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ విధ్వంసక పాలన, ఫేక్ ప్రచారంపై సమర్థవంతంగా తిప్పి కొట్టాలని నిర్ణయం తీసుకున్నామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్టుదల ఈ రాష్ట్రానికి అవసరమని ప్రజలు ఎన్డీఏ కూటమిని గెలిపించారని మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు అన్నారు. పార్టీ నాయకులను, పార్టీని అనుసంధానం చేస్తామని వివరించారు. తొలి ఐదు సంతకాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రజలు, రైతులు, నిరుద్యోగులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి అమరావతి, పోలవరం రెండు కళ్లు అని ఉద్ఘాటించారు. నదులను అను సంధానం చేస్తే ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వవచ్చని అన్నారు. కృష్ణా, గోదావరి జలాలను పోతిరెడ్డి పాడు ప్రాజెక్టులో ఎత్తి పోస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. పేదరికాన్ని నిర్మూలించేందుకే చంద్రబాబు పీ 4 ఫార్ములా తెస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇస్తామని కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. జన్మభూమి%–%2 త్వరలో ప్రారంభం కాబోతోందన్నారు. జన్మభూమి%–%2లో ప్రజల భాగస్వామ్యం దాతల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేలా ఉంటుంది. నామినేటెడ్ పోస్టుల్లో వడపోత జరుగుతోంది. అర్హుల్కెన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఉంటుందన్నారు. కూటమిగా గెలుపొందాం.. నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ అందరి ఆమోదంతో కూర్పు చేయాల్సి ఉంటుంది. పొత్తుల వల్ల టిక్కెట్లు దక్కని వారికి సరైన పదవులు దక్కని సీనియర్లకు నామినేటెడ్ పదవుల భర్తీ జరగనుందన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించిన తొలి జాబితా విడుదల చేస్తాం. చంద్రబాబు నాయకత్వం, పవన్ కల్యాణ్ పట్టుదల అవసరమని ప్రజలు భావించారు. ప్రజారంజక పాలన సాగిస్తూ పార్టీని ప్రభుత్వానికి అనుసంధానం చేసేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకుంటాం. తొలి ఐదు సంతకాలతో చంద్రబాబు ప్రజల్లో గొప్ప నమ్మకాన్ని కల్పించగలిగారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలకు చంద్రబాబు పలు కీలక విషయాలపై దిశానిర్దేశం చేశారు. నామినేటెడ్ పదవులపై చంద్రబాబు చర్చించారు. వీల్కెనంత త్వరగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పొలిట్ బ్యూరో సమవేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను విరీడియాకు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ‘దక్షిణ భారతదేశంలో జనాభా నిష్పత్తి రోజురోజుకూ తగ్గుతుంది. జనాభా నిష్పత్తి తగ్గడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం తగ్గుతాయి. తెలంగాణలో టీడీపీ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలి. పార్టీ సభ్యత్వ రుసుం రూ.100లతో ప్రారంభిస్తాం. సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షలు వచ్చే విధంగా పరిహారం ఇవ్వాలని నిర్ణయించారు. పేదరిక నిర్మూలనపై ప్రధానంగా చంద్రబాబు చర్చించారు. త్వరలో పేదరిక నిర్మూలనపై విధివిధానాలు రూపొందిస్తాం. విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలని నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ వర్గీకరణకు జిల్లాను యూనిట్‌గా తీసుకుంటాం. జన్మభుమి కార్యక్రమాలు తిరిగి ప్రారంభించాలని చంద్రబాబు నిర్ణయించారు. జన్మభూమి 2 గా ఈ కార్యక్రమానికి నామకరణం చేయాలని భావించారు. మొన్నటి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో సరిగ్గా దృష్టి పెడితే వైసీపీ గెలిచిన సీట్లలో మరో నాలుగు నుంచి ఐదు సీట్లు టీడీపీ గెలిచేది‘ అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# రాజ్యాంగేతర శక్తులుగా రేవంత్ సోదరులు

మొదటి పేజీ తరువాయి

తీసుకెళ్లిందు. కుటుంబ పాలన అంటే కేసీఆర్ ది. రేవంత్ రెడ్డిది కాదు. కావాలనే బట్ట కాల్చి విరీద ఏస్తున్నారు. ప్రాంతం వారు మోసం చేస్తే అక్కడే బొంద పెట్టాలి, ప్రాంతీయేతరులు మోసం చేస్తే బయట బొంద పెట్టాలని కాళోజీ నారాయణ రావు చెప్పారు. అందుకే పది ఏండ్లు తెలంగాణను మోసం చేసిన కేసీఆర్‌ను ప్రజలు బొంద పెట్టారు. మరొకసారి బద్నాం చేయాలని చూస్తే మెమేంటో చూపిస్తాం‘ అంటూ సంపత్ కుమార్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ తన సోదరులను తెలంగాణ విరీదకు వదిలేశారని.. అతని సోదరులకు ఏ పదవులు లేకున్నా రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సాక్షాత్తూ అసెంబ్లీ కమిటీ హాల్‌లో రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఏ హెూదా లేకున్నా స్పీకర్ దగ్గర వికారాబాద్ రివ్యూ విరీటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కొడంగల్‌లో తిరుపతి రెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కులను పంచుతుంటే తమ జెడ్పిటీస్ మహిపాల్ అడ్డుకున్నారని తెలిపారు. రేవంత్ మరో సోదరుడు కొండల్ రెడ్డికి ఏ హెూదా ఉందని అధికారులతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారని ప్రశ్నించారు. రేవంత్ అమెరికా పర్యటనలో స్వచ్ బయోతో రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల ఒప్పందం కుదుర్చుకుందని, ఆ కంపెనీ రేవంత్ మరో సోదరుడు ఎనుముల జగదీశ్ రెడ్డిది అని తెలిపారు. పదిహేను రోజుల క్రితమే ఆ కంపెనీ ఏర్పాటయ్యిందని అన్నారు. ఇవే కాకుండా రేవంత్ సోదరుల ఆధ్వర్యంలో నాలుగు సంస్థలు ఏర్పాటు అయ్యాయన్నారు. ఈ సంస్థల ద్వారానే రేవంత్ బ్లాక్ మనీని వైట్‌గా మారుస్తున్నారని విమర్శలు గుప్పించారు. ప్రధాన కంపెనిలే కాకుండా రేవంత్ సోదరులు అనేక మైక్రో సంస్థల్లో డైరెక్టర్లుగా ఉన్నారన్నారు. రేవంత్ సోదరులు రియల్టర్లను బెదిరించి విచ్చల విడిగా అవినీతికి పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలు చేశారు.

# కూలిపోయే గోడలు కట్టి బురద జల్లే ప్రయత్నమా!

మొదటి పేజీ తరువాయి

చేస్తున్నారన్నారు. వర్షాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై హైదరాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో భట్టి సవిరీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుంకిశాలపై వార్తల్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని చెప్పారు. మేడిగడ్డ గోదావరి నదిపై మాత్రమే కాదని, కృష్ణానదిని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్ట లేదని చెప్పారు. సుంకిశాలను బీఆర్ఎస్ నిర్మించిందని చెప్పారు. డిజ్కెన్ లోపం వల్ల సుంకిశాల కూలిందని.దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుంకిశాల కట్టింది తాము కాదని గత ప్రభుత్వం కట్టిందేనని స్పష్టం చేశారు. గోదావరి మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం కేసీఆర్ ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పారు. 2021లో మొదలు 2023 జూల్కెలో సుంకిశాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ పాపాలను తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పాపాలను భరించలేక ఇప్పటికే ప్రజలు కేసీఆర్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పారని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పదోన్నతులపై ఉద్యోగులతో చర్చిస్తామని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎస్పీడీసీఎల్ అధికారులకు భట్టి విక్రమార్క అదేశించారు. వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధింత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతర్జాతీయ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాపై దిశానిర్దేశం చేశారు. ఎస్పీడీసీఎల్‌లో అంతర్గత బదిలీలు, ప్రమోషన్లపై కూడా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఏద్కెనా ఇబ్బంది అయితే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల కోసమే నిరంతరం ఎస్పీడీసీఎల్ పనిచేస్తోందని మర్చిపోవద్దని అన్నారు.

# నోరు తెరిస్తే ప్రతిపక్ష హెూదా పోతుంది

మొదటి పేజీ తరువాయి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సీతారామ రీ డిజైన్ పేరుతో బీఆర్ఎస్ పార్టీ గొప్పలకు పోయి పేదోడి సొమ్మును దుర్వినియోగం చేసిందని. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీలైనంత పొదుపు చేస్తూ సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 550 కోట్లు పాత పేమెంట్లు చేశామని నిద్రపోతున్న కాంట్రాక్టర్లను మేల్కొల్పి సీతారామ లక్ష 75 వేల ఎకరాల ఆయకట్టును స్థిరకరించేందుకు 93 కోట్లు ఖర్చుపెట్టి 9.6 కిలోమీటర్లు ఏన్కూరు వద్ద లింకు కెనాల్ ను ఏర్పాటు చేశామని. ప్రజల సొమ్ము నిరుపయోగంగా గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది. కానీ ఇందిరమ్మ రాజ్యం వచ్చాక యుద్ధ ప్రాతిపదికన కెనాల్ పూర్తి చేస్తున్నామని. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పదవి నుంచి దిగిపోయే నాటికి రాష్ట్రం అప్పు 7. లక్షల 19 వేల కోట్లు వుంది. ప్రతి నెల ఈనాటి తెలంగాణ ప్రభుత్వం 6 వేల కోట్లు వడ్డీనే చెల్లిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బందుల్లేకుండా చిత్తశుద్ధితో 31 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని. నిబద్ధతతో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల నెరవేర్చేందుకు ప్రభుత్వం అర్హులైన రైతులకు రుణమాఫీ చేస్తుందని గ్రామీణ ప్రాంతాలలో తెల్ల రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ కార్డులు ఇబ్బందులు ఉన్నాయని. రాబోయే కొద్ది రోజుల్లో అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు ఆసరా పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందరమ్మ రాజ్యమన్నారు ఆయన అన్నారు. రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండేందుకు భరోసా కల్పించేందుకు చట్టాన్ని సవరించబోతున్నామని ప్రజల అభిప్రాయాలతో రెవిన్యూ చట్టాన్ని మార్చబోతున్నామని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో ఇళ్ల స్థలాల రెగ్యులరేషన్ చేసేందుకు 25 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని రాబోయే మూడు నెలల లోపు నాణ్యమైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను అప్రూవల్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని. గడిచిన ప్రభుత్వం పాపాలే ఈనాటి రైతు ఆత్మహత్యలకు కారణాలని బీఆర్ఎస్ కపట ప్రేమ కపట నాటకాలను రైతులు,నిరుద్యోగ యువతులు ప్రజలు గమనిస్తున్నారని చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తే ప్రధాన ప్రతిపక్ష నాయకులు కారు కోతలు కూస్తున్నారని. మళ్లీ నోరు తెరిస్తే ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా పోతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. మొన్న కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనీసం తెలంగాణ రాష్ట్ర పేరు ఉచ్చరించక పోవడం బడ్జెట్ కేటాయించక పోవడం దారుణమని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించి రాష్ట్రానికి రావలసిన నిధులు సముచిత స్థానం కల్పించాలి ఆయన కోరారు, రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతగా 4.5 లక్షల ఇల్లు ఈ నెల ఆఖరి కల్లా ప్రారంభించబోతున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పంటల భీమా కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని రైతును రాజకీయాలనేదే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్, సీతారామ ప్రాజెక్టు అధికారులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ మువ్వ విజయ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, పొంగులేటి అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు, శ్రీకాకుళంలో ఏనుగుల బీభత్సం

మొదటి పేజీ తరువాయి

కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను పంపించాలని కర్ణాటక రాష్ట్రాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరారు. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడేందుకు పవన్ బెంగళూరు వెళ్లారు. కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో భేటీ అయ్యారు. చిత్తూరు జిల్లా పరిధిలోను, పార్వతీపురం ప్రాంతంలోను ఏనుగులు ఊళ్ళ విరీదకు వచ్చి పంటలు నాశనం చేస్తున్నాయని, ప్రాణ హాని కలిగిస్తున్నాయని, ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమేందుకు కుంకీ ఏనుగులు అవసరమని బి. ఖండ్రేకు తెలిపారు. ఈ కుంకీ ఏనుగులు కర్ణాటక అటవీ శాఖ పరిధిలో ఉన్నాయని, కొన్ని కుంకీ ఏనుగులు ఏపీకి ఇవ్వాలని పవన్ కల్యాణ్ కోరారు. దీనిపై కర్ణాటక అటవీ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లా పరిధితో పాటు ఇటు పార్వతీపురం ప్రాంతంలో ఏనుగుల సమస్య ఇబ్బందికరంగా మారింది. అవి ఊళ్ళ విరీదకు వచ్చి రైతులు కష్టపడి పండిరచుకున్న పంటలను నాశనం చేస్తున్నాయి. ఫలితంగా ఎంతో మంది నష్ట పోతుండగా కొంత ప్రాణహాని కూడా ఉంటోంది. ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరమడం కోసం కుంకీ ఏనుగులు అవసరం అని భావిస్తున్నారు. ఆ కుంకీ ఏనుగులు కర్ణాటక వద్ద ఉండగా ఆరు కుంకీ ఏనుగులు మన రాష్ట్రానికి ఇచ్చేలా కర్ణాటక అటవీ శాఖను పవన్ కల్యాణ్ కోరారు. ఈ విషయంపై ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో చర్చించారు. ఇంకా ఎర్రచందనం అక్రమ రవాణా విషయంలో కూడా ఇరువురు చర్చలు జరిపినట్లు తెలిసింది. స్మగ్లింగ్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఖండ్రేతో పవన్ చర్చలు జరిపారు. పొరుగు రాష్ట్రాల సహకారంతో ఎర్ర చందనం దోపిడీని అరికట్టవచ్చని పవన్ తెలిపారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ కట్టడి కోసం కలిసి పని చేయాలని కోరారు. ఇదే సందర్భంలో పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో సినిమాల్లో హీరోలు అడవులను కాపాడేలా వ్యవహరించి హీరోయిజం చూపేవారని కానీ, ఇప్పుడు పరిస్థితి మారిందని అన్నారు. ఇప్పుడు అడవుల్లో చెట్లను నరికి స్మగ్లింగ్ చేయడం హీరోయిజం అయిందని వ్యాఖ్యానించారు. తాను సినీ రంగానికి చెందిన వాడినే అయినప్పటికీ పరిస్థితులు ఎలా మారిపోయాయో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ 40 ఏళ్లలో ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చాం అంటూ పవన్ ప్రశ్నించారు. గురువారం కర్ణాటక పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అయింది. గురువారం పవన్ బెంగళూరులో కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో భేటీ అయ్యారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలను అల్లు అర్జున్ పుష్ప సినిమాను ఉద్దేశించే చేశారని సోషల్ విరీడియాలో చర్చ జరుగుతోంది. పుష్ప సినిమా పూర్తిగా ఎర్రచందనం స్మగ్లింగ్ చుట్టే తిరుగుతుంది. అందులో హీరో అయిన అల్లు అర్జున స్మగ్లింగ్ చేస్తూ హీరోయిజం ప్రదర్శిస్తుంటాడు దీంతో అల్లు అర్జున్ ను టార్గెట్ చేసి పవన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తున్నారు. పైగా అల్లు అర్జున్ కు మెగా కుటుంబంతో బేధాభిప్రాయాలు ఉన్నట్లుగా ప్రచారం ఉంది. గత ఎన్నికల సమయంలో అల్లు అర్జున పవన్ కల్యాణ్ కోసం పిఠాపురానికి ప్రచారానికి రాకుండా, ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి కోసం ప్రచారానికి నంద్యాల వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ పరిణామం కూడా అప్పట్లో సంచలనం అయింది. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా పవన్ కల్యాణ్ అల్లు అర్జున్ ను ఉద్దేశించే పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారని అంతా అనుకుంటున్నారు. అయితే పవన్ వ్యాఖ్యలు సంచలనంగా మారడంతో ఢల్లీలో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. పవన్ ఎవరినీ ఉద్దేశించి వ్యాఖ్యలు చేయరని అన్నారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా ఎవరిని విమర్శించరు. పర్యావరణాన్ని కాపాడాలి, మొక్కలు పెంచాలనే ప్రత్యేక కార్యాచరణతోనే అటవీ పర్యావరణ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పవన్ చేసిన వ్యాఖ్యలు సోషల్ విరీడియాలో వైరల్‌గా మారాయి. మెగా కుటుంబానికి చెందిన ఓ నటుడి గురించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## వయనాడ్‌లో రేపు ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ ఆగస్ట్ 8(నిఘా న్యూస్) ప్రకృతి సృష్టించిన బీభత్సంతో కేరళలో వయనాడ్ జిల్లా ఇప్పుడిప్పుడే తేరుకుంటోంది. అయినా వర్షభయం మాత్రం వున్నాడుతూనే ఉంది. ఈ క్రమంలో బాధిత ప్రజలను ఓదార్చి, విలయాన్ని నేరుగా చూడాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ఈ మేరకు శనివారం ఆయన వయనాడ్ జిల్లాలోని చూరల్మల, ముండక్క గ్రామాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 10వ తేదీన, శనివారం ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. అలాగే నిరాశ్రయులు తలదాచుకున్న పునరావాస కేంద్రాలను సైతం ఆయన ఈ పర్యటనలో భాగంగా సందర్శించనున్నారు. వయనాడ్‌లో చోటు చేసుకున్న ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతోపాటు కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన ఎంపీలు విజ్ఞప్తి చేసిన విషయం విదితమే. పర్యటన అనంతరం ప్రధాని ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారన్నది ఆసక్తిగా ఎదరు చూస్తున్నారు. వయనాడ్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగి పడడంతో మృతుల సంఖ్య 417కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సమాచారం. అలాగే వందలాది మంది గల్లంతయ్యారు. వారి కోసం నేటికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. 10 వేల మందికి పైగా నిరాశ్రయులు వివిధ పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ శనివారం ఢల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కేరళ బయల్దేరి వెళ్తారు. అక్కడ కన్నూర్‌లో ల్యాండ్ అవుతారు. అక్కడి నుంచి కొండచరియలు విరిగిపడిన ప్రాంతానికి వెళ్లి అక్కడి పరిస్థితిని సవిరీక్షించనున్నారు. అనంతరం ప్రమాద బాధితుల్ని మోదీ పరామర్శించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు గురువారం వెల్లడిరచాయి. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ ఇటీవల వయనాడ్ జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల కీలక ప్రకటన చేశారు. భారీ వర్షాలు, వరదలపై కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించామని చెప్పారు. కానీ కేరళ ప్రభుత్వం తమ హెచ్చరికలను బేఖాతరు చేసిందన్నారు. దీనిపై కేరళ సీఎం పినరయి విజయ్ స్పందించారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి హెచ్చరికలు జారీ చేయలేదన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కేరళ సీఎం ఖండిరచారు.

## సోమేశ్‌కు బిగుస్తున్న ఉచ్చు

మొదటి పేజీ తరువాయి

చేపట్టారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ కేసును సిఐడికి అప్పగించింది. సిసిఎస్ నుంచి ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసిన సిఐడి అధికారులు దర్యాప్తును ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం మేరకే మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ సహా నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వీస్ టాక్స్ అదనపు కమిషనర్ ఎస్‌వి కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబు, ప్లియాంటో టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులకు నోటీసులు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. స్పెషల్ ఇనిషియేటివ్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా సోమేశ్ కుమార్ సర్వీస్ టాక్స్ అధికారులు విశ్వేశ్వరరావు, శివరామ ప్రసాద్, శోభన్ బాబులకు ఆదేశాలు ఇచ్చినట్లు సిఐడి అధికారులు ఆధారాలను సేకరించినట్లు చెబుతున్నారు. కమర్షియల్ టాక్స్ సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ డ్కెరెక్టర్ రవి కనూరి అందించిన ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా దర్యాప్తును సిఐడి అధికారులు చేపట్టారు. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ చెల్లింపుల్లో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సహా 75 కంపెనీలకు లబ్ది చేసినట్లు ఆధారాలను సేకరించారు. ఈ కుంభకోణంతో ప్రభుత్వ ఖజానాకు సుమారు 1000 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సిఐడి అధికారులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. సిఐడి దర్యాప్తు ముమ్మరం అయితే కీలక అంశాలు వెలు గులోకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ కేసును సిఐడి అధికారులు ప్రత్యేకంగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభు త్వం ఈ కేసుపై సీరియస్ గానే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దలు ఈ కేసు విషయంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసు కుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లేలా చేశారని ప్రభుత్వం భావించిన నేపథ్యంలోనే దీనిపై విచారణ చేపట్టింది. వీల్కెనంత వేగంగా విచారణ పక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్న నేపథ్యంలో సిఐడి అధికారు లు దూకుడు పెంచారు. కొద్దిరోజుల్లోనే నోటీసులు అందించి వారిని విచారించేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. సదరు అధికారుల ను విచారించిన తర్వాత కీలక అంశాలు బయటపడే అవకాశం ఉందని చెబుతున్నారు.

### వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలి

మొదటి పేజీ తరువాయి

ప్రాంతాన్ని వంద శాతం ఈ క్రాపింగ్ కింద నమోదు చేయాలని స్పష్టం చేశారు. జుల్కె నెలలో వరదల వల్ల ప్రభావితమైన రైతులకు 36 కోట్ల ఇన్ పుట్ సబ్సీడీని రాష్ట్ర విపత్తు నిధి నుంచి మంజూరు చేయాలని ఆదేశించారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 140 డ్రోన్లు మాత్రమే వినియోగిస్తున్నామని వెల్లడిరచారు అధికారులు. ఇక, కరవు ప్రాంతాల్లో మాయిశ్చర్ ను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా పరిశీలన చేసి చర్యలు చేపట్టాల్సిందిగా.. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో ఉద్యాన పంటల ఉత్పత్తి పెరిగేలా చర్యలు చేపట్టాల్సిందిగా సూచించారు. ఇక, మైక్రో ఇరిగేషన్ మాన్యుఫాక్చరింగ్ పార్కు ఏర్పాటు పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు నాయుడు. నిమ్మ, టమాటా, మామిడి వంటి ఉత్పత్తుల విలువ జోడిరచే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించా లన్న సీఎం. ఈ ఉత్పత్తుల ఎగుమతులకు ఎయిర్ కార్గో సేవల్ని అందించేలానూ చూడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రారంభించను న్న అన్నదాత సుఖీభవ కార్యక్రమం అమలుపై కొన్ని సూచనలు చేశారు. లబ్ధిదారులను గుర్తించేందుకు మొబ్కెల్ నెంబర్లు%–% బ్యాంకు ఖాతాలను అనుసంధానానికి ఆదేశించారు.. ఈ మేరకు జియో ట్యాగ్ చేయాలని సూచించారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలపై జరిగిన సవిరీక్షా సమావేశంలో చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో బాగంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధి ఆర్ కే పురం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు.
-మల్కాజిగిరి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):

## ఉచిత వైద్య శిబిరం



**రామంతాపూర్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్ రవీంద్రరెడ్డి నగర్‌లో గురువారం ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ,జిఆర్బిఎస్, ఈసీజీ,వెయిట్ చెకింగ్,2డి ఎకో టెస్టులు చేశారు.కాలనీలలో ఉండే నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని మాజీ కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా రెడ్డి మహేందర్ సూరం శంకర్ సాగర్ వెంకటాచారి సోమయ్య, సతీష్ ,రమేష్ ,ధనుంజయ్ నాగేష్ సోమేశ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విరాళాలు సేకరించిన సిపిఎం నేతలు



**కారేపల్లి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** కేరళ రాష్ట్రంలోని వయినాడ్ దుర్ఘటనలో నష్టపోయిన ప్రతి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేందర్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో పలు ప్రాంతాల్లో విరాళాలు సేకరించారు. వరద బీభత్సానికి ఐదు వందల మందికి పైగా బాధితులు మరణించారని సాయం అందించేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు.

## జమ్లా నాయక్ ను పరామర్శించిన నేతలు



**కారేపల్లి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలో కోమట్లగూడెం తాజా మాజీ ఎంపీటీసీ భూక్య సోనీ భర్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్య నాయక్ కు ఇటీవల గుండెపోటు రావడంతో చికిత్స అనంతరం తన స్వగ్రామమైన గాదేపాడు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నేతలు నాయక్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. జమ్లా నాయక్ తో మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ,ఇన్కమ్ టాక్స్ కమిసినర్ లావుడియా జీవన్ లాల్ ఫోన్ లో మాట్లాడి ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, అడప పుల్లారావు ,అజ్మీర వీరన్న, మాజీ సర్పంచ్ భూక్య రంగారావు నాయకులు మదబోయిన సత్యనారాయణ, మేకల చిన్న నారాయణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు



**నిజాంపేట్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సబిత లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాధాకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ ఇస్మాయిల్ జాల శంకర్ చరణ్ బాబా వారిష్ దొర హరీష్ నయీమ్ శ్రీనివాస్ రాజు రవి మానయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ లోని మహాంకాళీ అమ్మ ఈదమ్మ ఆలయాలలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి దంపతులు పూజలు చేశారు. బోనాలను పురస్కరించుకొని గురువారం అమ్మవార్లను వారు దర్శించుకున్నారు.
-ఉప్పల్ ఆగస్టు 8 (నిఘా న్యూస్):

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**చిలుకానగర్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ ధనం పచ్చదనం గురువారం 4వ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీలో జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో కలిసి నాలా పూడికతీత పనులను పర్యవేక్షించారు. కాలనీవాసులు బస్తీ వాసులు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. నాలాల్లో వ్యర్థ పదార్థాలు వేయొద్దని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ప్రతి వర్షపు నీరు కాలువల ద్వారా చెరువులకు చేరే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కొక్కొండ జగన్ ముద్దాం శ్రీనివాస్ యాదవ్, బాలు గౌడ్ బంటి గౌడ్, జిహెచ్ఎంసి శానిటేషన్ డి.ఈ. చందన సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి ఇంజనీరింగ్ విభాగం డి.ఈ. నిఖిల్ రెడ్డి, ఏ.ఈ. రాజ్ కుమార్ సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా,నందగోపాల్ ,ప్రకాష్ శివ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లే కాదు.. పనులు చేసి పెట్టండి

### గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలికి బిజేపీ కార్పొరేటర్ల వినతిపత్రం



**హబ్సిగూడ, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి కార్పొరేటర్ లు చేతన, బండారు శ్రీవాణి,రాజ్యలక్ష్మి, తదితరులు గురువారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని వారి కార్యాలయంలో కలిసి డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం కేవలం ఫోటోలకే పరిమితం అయిందని దానివల్ల ప్రజలకు ఎటువంటి పనులు ముందుకు సాగడం లేదని వారు తెలిపారు. డివిజన్లో గత మూడు సంవత్సరాల నుంచి సమస్యలు ఎన్నో పేరుకుపోయాయని. ఎన్ని సార్లు చెప్పినా వాటికి నిధులు ఇవ్వడం లేదని ఇప్పటికైనా ప్రత్యేకనిధులు కేటాయించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ ను కోరారు. ప్రజల దగ్గర ముక్క పిండి ట్యాక్సులు వసూలు చేస్తున్నారని కొత్త పద్ధతిలో డ్రోన్ కెమెరాలు పెట్టి మరీ టాక్స్ వసూలు చేసే కార్యక్రమాన్ని చేస్తామన్నారు కానీ ,ట్యాక్సీలు కట్టే ప్రజలకి కనీస సౌకర్యాలు లేక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కుక్కల బెడద, దోమల బెడద, డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య, విపరీతంగా ఉందని వాటన్నిటిని త్వరలోనే పరిష్కరించాలని కమిషనర్ కి కార్పొరేటర్లు వినతిపత్రం అందజేశారు.

# మేకగూడ గ్రామంలో వన మహోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**షాద్ నగర్/నందిగామ, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** పచ్చదనమే పది కాలాల పాటు సురక్షితంగా ఉంచుతుందని, మానవ మనుగడకు చెట్టు ప్రకృతి ప్రధాన కారణమని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నందిగామ మండలం మేకగూడ గ్రామంలో యునైటెడ్ వే అఫ్ హైదరాబాద్, మైక్రోసాఫ్ట్ సంస్థల ఆధ్వర్యంలో మేకగూడ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నందిగామ మండల్ అధ్యక్షులు పద్మారెడ్డి, మేకగూడ మాజీ ఎంపీటీసీ రాజు నాయక్, ట్రీ ప్లాంటేషన్ యునిట్రైట్ సంస్థ, మైక్రోసాఫ్ట్ చందన కమిటీ ఆఫీసర్, చంద్రకాంత్ ఈడీ, మధువతి సీనియర్ మేనేజర్, రాములు మేనేజర్, సాయికిరణ్ మేనేజర్,మాజీ సర్పంచ్ పార్వతమ్మ మల్లేష్ యాదవ్, మహిళా సంఘం నాయకురాలు మంజుల, స్వప్న శిరీష నరసింహ, పిఎసిఎస్ మేకగూడ డైరెక్టర్ యాదయ్య, రైతు కోఆర్డినేటర్ నెంబర్ మేకం రాజు మోహన్ నాయక్, మేకగూడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వయనాడ్ బాధితులకు జై భారత్ పార్టీ లక్ష విరాళం



**శ్రీకాకుళం, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** భారతదేశంలో అభివృద్ధికి అందానికీ చిరునామాగా ఉన్న కేరళలో ప్రస్తుతం ప్రకృతి విలయతాండవానికి అతలాకుతలంగా మారి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసి బతుకులను చిద్రం చేసింది.ఈ విపత్కర పరిస్థితుల్లో తన వంతు సహాయంగా టెక్కలి జై భారత్ నేషనల్ పార్టీ ఇన్చార్జి బైపల్లి పరమేశ్వరరావు లక్ష రూపయలు కేరళ ముఖ్యమంత్రి నిధికి అందించారు. కాగా ఆకస్మిక ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమయంలో మనిషికి సాటి మనిషి తోడు ఉందామని కేరళ ప్రభుత్వానికి విరాళాల రూపంలో ఆర్థికంగా అండగా మనకి వీలయినంత వరకు సహాయపడదాం అని నేరుగా కేరళ ముఖ్యమంత్రి విపత్తు రిలీఫ్ ఫండ్ బ్యాంక్ ఖాతాకు మన వంతు విరాళాలు అందచేద్దాం అని టెక్కలి జై భారత్ నేషనల్ పార్టీ ఇన్చార్జి బైపల్లి పరమేశ్వరరావు తెలిపారు. అయితే ఇది వరకే ఇతను రాజకీయాల్లోకి రాకముందు కరోనా హుదూద్ తుఫాన్, కర్నూల్ వరదలు, కోవిడ్ వంటి విపత్కర సమయాల్లో కష్టాల్లో ఉన్న వాళ్ళకి భోజన సదుపాయాలు, ఆయా ప్రభుత్వాల ముఖ్య మంత్రి, ప్రధాన మంత్రి నిధులకు భారీ విరాళాలు అందించేవారు. ఇండియన్ ఆర్మీ విధుల్లో చని పోయిన కుటుంబాలకు తన వంతు సహాయాలు చేస్తూ సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందారు.

# పాకాలలో పాఠశాల విద్యా కమిటీల ఎన్నిక



**చంద్రగిరి, ఆగస్ట్ 8 (నిఘా న్యూస్):** పాకాల మండలంలో పాఠశాలల్లో ఉన్న పేరెంట్స్ కమిటీల స్థానంలో స్కూల్ మేనేజ్‌మెంట్ విద్యా కమిటీలను గురువారం నియమించారు.రాష్ట్ర సమగ్ర శిక్ష డైరెక్టర్ డి.శ్రీనివాసరావు షెడ్యూల్ విడుదల చేశారు.పాకాల మండలం గాదంకి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ వి.సుదర్శన్ బాబు,వైస్ చైర్మన్ పి.నీలిమ,కో ఆప్షన్ నెంబర్లుగా ఇరుగు గురుమూర్తి,గాదంకి సుబ్బయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గాదంకి ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సి.చంద్ర,వైస్ చైర్మన్ లుగా జి.రోజా ఎన్నికయ్యారు.పాకాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి.ముని ప్రభాకర్,వైస్ చైర్మన్ పి.సరిత ఎన్నికయ్యారు.అదేవిధంగా పాకాల మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ లుగా,వైస్ చైర్మన్ లుగా,కమిటీ మెంబర్లుగా గురువారం ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భరత్ నగర్ లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

### పాల్గొన్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సునీత యాదవ్



**మల్కాజిగిరి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** సర్కిల్ పరిధి మౌలాలి డివిజన్ భరత్ నగర్ లో మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరిగింది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, మహిళా నాయకురాలు ఈటల శ్రమిత ముఖ్య అతిధులు గా హాజరైనారు. శ్రావణ మాసం సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ఉపవాసంతో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ డివిజన్ బిజెపి నాయకులు.. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 50 ఏళ్లు పూర్తి చేసుకున్న ఫెడరల్ బ్యాంక్



**హైదరాబాద్, ఆగస్ట్ 8 (నిఘా న్యూస్):** దేశంలోని ప్రైవేటు రంగ బ్యాంకుల్లో ప్రముఖమైన ఫెడరల్ బ్యాంక్ హైదరాబాద్ నగరంలో 50 ఏళ్లు పూర్తిచేసుకుందని ఫెడరల్ బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జోనల్ విభాగాధిపతి బి.దిలీప్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు గత ఐదు దశాబ్దాలుగా తెలంగాణలో 37 శాఖల్లో తన ఉనికిని విస్తరించి గణనీయమైన వృద్ధిని సాధించిందన్నారు. గ్రామీణ, వ్యవసాయ అభివృద్ధి అనే కీలకమైన రంగాలకు కూడా బ్యాంక్ ఉనికి విస్తరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామిగా ఉందన్నారు. ఈ ఏడాది 10 నుంచి 12 కొత్త శాఖలను ప్రారంభించేందుకు సమాయత్తం అవుతుందని తెలిపారు.

## పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా ఇప్పిలి హేమని



**శ్రీకాకుళం, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** టెక్కలి మండలం రావివలస పంచాయతీ చిన్ననారాయణపురంలో ఎంపిపి ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా ఇప్పిలి హేమని ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికలలో భాగంగా మండల ప్రజా పరిషత్ పాఠశాల చిన్న నారాయణ పురంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరావు ఎన్నికల అధికారిగా వ్యాహరించారు. ఉపాధ్యాయులు, మాదవి, బడే నారాయణరావు పాల్గొన్నారు. ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ప్రతి క్లాసు కు ముగ్గురు చొప్పున సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకున్నటువంటి 15 మంది సభ్యుల నుంచి చైర్మన్ గా ఇప్పిలి హేమని,వైస్ చైర్మన్ గా పందిరి కూర్మారావుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇప్పిలి జగదీశ్వర రావు, దాసరి వాసుదేవ్, తురుక మల్లేసు,తురక కృష్ణారావు వాకాడ.ధనుంజయ, మురపాల అప్పారావు, మురపాల జీవనరావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ కమిటీ చైర్మన్ గా భారతి



**శ్రీకాకుళం, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా కొండాల భారతి ఎన్నికయ్యారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో భాగంగా గురువారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల దండు గోపాలపురంలో ప్రధానోపాధ్యాయులు కె.చైతన్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశం 218 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ప్రతి తరగతి ముగ్గురు చొప్పున సభ్యుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నుకున్నటువంటి 15 మంది సభ్యుల నుంచి చైర్మన్ కొండాల భారతి, వైస్ చైర్మన్ బాలక.బాలరాజుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్ర్యమములో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి తిరుపతిరావు నాగేశ్వరరావు లక్ష్మి, పార్వతి ఉమ, రాము చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, కృష్ణవేణి, మార్కండేయులు, రోజ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



**మేడిపల్లి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం 25వ డివిజన్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కుక్కల బెడద కాలానుగుణ వ్యాధులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక 25 డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి, ఏఎన్ఎం భారతి, పాఠశాల ప్రిన్సిపల్ సత్యప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు, ఆశ వర్కర్, ఆర్ పి నోడల్ ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేరళ ఆయుర్వేదిక్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ లో ఉప్పల హరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేరళ ఆయుర్వేదిక్ సెంటర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంప్రదాయ వైద్య చికిత్సలలో అతి పురాతనమైనది ఆయుర్వేదం అని అన్నారు ఆయుర్వేదిక్ విధానాలలో కొన్ని రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి కుంట సిద్ధిరాములు సుధాకర్ గౌడ్ నదీం రాయ్ ఎల్లా గౌడ్ నరేందర్ రెడ్డి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆటో బలరాం సమ్మయ్య నేత కుంటి మల్లేష్ కాలే నాగేష్ కాలే గణేష్ కుంట వేణు సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన తమిళనాడు వైద్య బృందం



**కీసర, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆరోగ్య అధికారుల బృందం, అదనపు ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో మేడ్చల్ జిల్లా కీసరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వివిధ అంశాలను వారు సమీక్షించారు. ప్రాథమిక సంరక్షణ అవలోకనం నాణ్యత ప్రమాణాలను నిర్వహించడం డిజిటల్ హెల్త్ అప్లికేషన్స్, రోగులకు ఆహార ఏర్పాట్లు వారి అనుభవం, సంతృప్తి, రోగి సంరక్షణ, పారిశుధ్యం, పరిశుభ్రత విధానాలతో సహా నాణ్యమైన సేవల నిర్వహణకు సంబంధించి విలువైన సూచనలను వారు అందించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.సరస్వతి, జిల్లా కార్యక్రమ అధికారి డా.మల్లీశ్వరి, జిల్లా నాణ్యత మేనేజర్ సురేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డాక్టర్ సౌందర్యలత, డాక్టర్ సుష్మ, బస్తీ దవాఖాన వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గోల్నాక, ఆగస్ట్ 8 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ నెహ్రూ నగర్ లో గురువారం నాలుగో రోజు నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రు నగర్ నుండి కాచిగూడ రైల్వే స్టేషన్ రహదారి ఇరువైపులా ఉన్న వ్యర్థాలను పారిశుధ్య సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత బస్తి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్ లోని మొరంకోరి, లంక, చారి లేన్ వివేకానంద నగర్, ఓల్డ్ రామాలయం కాలనీ తదితర ప్రాంతాల్లో నాలుగు రోజు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ అమృత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయా ప్రాంతాల్లోని మట్టి కుప్పలు తొలగించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రవీందర్, ఏఈ దివ్య, డబ్ల్యూఐ నరేందర్, సిఓ చండీ కేశవరం, ఎస్ఎఫ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

*-నల్లకుంట ఆగస్ట్ 8(నిఘా న్యూస్):*

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బాలాపూర్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో సుమారు 20 మంది లబ్ధిదారులకు సుమారు 10 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. జిల్లెల్లగూడ క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యగారిపల్లెలో ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం



**చంద్రగిరి, ఆగస్ట్ 8 (నిఘా న్యూస్):** పాకాల మండలం కె.ఒడ్డేపల్లి పంచాయితీ బొల్లినేని రామయ్యగారిపల్లెలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు కలసి చంద్రగిరి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందినసందర్భంగాబొల్లినేనిరామయ్యగారిపల్లెలోపండగ వాతావరణంలో ఆత్మీయ సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. యువత టపాకాయలు కాలుస్తూ మహిళలుమంగళహారతులతోదిష్టి తీసి గ్రామంలోకి ఆహ్వానించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కలసి పనిచేద్దాం, గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం అంటూ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉండడంతో కొన్ని పనులు ఆలస్యం అవుతున్నాయని నెల రోజుల్లో అన్ని సక్కబడతాయని తెలిపారు.గ్రామస్తులు తెలిపిన సమస్యపై స్పందిస్తూ అధికారులతో ఇప్పటికే మాట్లాడడం జరిగిందని, అతి తొందరలోనే సమస్య పరిష్కారానికి గ్రామాలలో కూర్చొని సమస్యలపై చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేద్దామని తెలిపారు.త్రాగు నీరు,సైడ్ కాలువలు, బోర్లు శుభ్రత వంటి సమస్యలపై మొదటగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. పార్టీలకు అతీతంగా కలిసిమెలిసి గ్రామాలలో అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలు చేసిన కృషిని మరువలేనని అన్నారు. ఈ సమావేశంలో బొలినేని మహేష్,పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, టీడీపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి, మండల అధ్యక్షుడు నాగరాజు నాయుడు కార్యదర్శి పల్గున, టిడిపి నాయకులు నంగా బాబు రెడ్డి, కనకరాజు ఆముదపాకల శ్రీహరి నాయుడు, కనుమూరి సురేష్ ప్రవీణ్, వడ్డేపల్లి సర్పంచ్ గ్రామస్తులు, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





### నిరంతరం ప్రజాసేవలోనే ఉంటాను మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం రావల్ కోల్ గ్రామంలో నిర్మించినటువంటి గంగపుత్ర సంఘం భవనాన్ని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని ప్రజలకు సేవ చేయడం అంటే తనకి ఎంతో ఇష్టమని అన్నారు. ప్రజలు తన వెంట ఉన్నందునే మంత్రిగా పనిచేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందనని అన్నారు. రావల్కోల్ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించామని, గ్రామంలో సిసి రోడ్లను సొంత నిధులతో వేయించామని మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, సీనియర్ నాయకులు రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీ గోపాని వెంకటేష్, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి గంగపుత్ర సంఘం గ్రామ అధ్యక్షుడు కే.మహేష్ ఉపాధ్యక్షుడు బాబు కోశాధికారి శంకర్, ఏం వెంకటేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ పునఃప్రారంభం

### సింగిల్ విండో చైర్మన్ బాపురావు

### హాజరైన కొండూరి రవీందర్ రావు



**ముస్తాబాద్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు ఆధ్వర్యంలో మండలంలోని గూడెం, అవునూర్ గ్రామాల మధ్య పెట్రో బంకు పునః ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ సహకార సంఘం చైర్మన్ కొండూరు రవీందర్ రావు హాజరై ప్రారంభించారు. పోతుగల్ సహకార సంఘం సహకారంతో అన్ని వసతులతో కూడిన పెట్రోల్ బంకును పున: ప్రారంభించామని చైర్మన్ బాపూరావు పేర్కొన్నారు. రైతులు, ముస్తాబాద్, సిరిసిల్ల,ఎల్లారెడ్డిపేట ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేదన్నారు. రైతులకు సమయం, డబ్బు ఆదా అవుతుందని రైతులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నాణ్యమైన ప్రమాణాలతో సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అల్మాస్ పూర్ పాక్స్ చైర్మన్ మోహన్ రెడ్డి,ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మార్కుడ్ పేట డైరెక్టర్ బండ నర్సయ్య, ఎల్లారెడ్డిపేట పాక్స్ చైర్మన్ కృష్ణా రెడ్డి, కొలనూరు పాక్స్ చైర్మన్ రామ్ మోహన్ రావు, ముస్తాబాద్ పాక్స్ చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, బీపీసీల్ సేల్స్ ఆఫీసర్ మన్విందర్ సింగ్ పోతుగల్ పాక్స్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ డైరెక్టర్లు, సీఈఓ కృష్ణ సిబ్బంది మండల మాజీ ప్రజా ప్రతినిదులు,మండల నాయకులు, రైతులు శ్రేయబిలాషులు తదితరుల పాల్గొన్నారు.

# గోవిందపురం పాఠశాల కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం



**శ్రీకాకుళం, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రభుత్వ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు విద్యార్థి తల్లిదండ్రులు చైర్మన్ వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చైర్మన్ గా కర్ని శ్రీను, వైస్ చైర్మన్ గా గొర్లె శాంతారావు, కో అప్టేడ్ మెంబర్ పాలవలస వేణు గోపాల్ లావేటి శంకర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా పోతల.నీలవేణి, వైస్ చైర్మన్ గా మెట్ట మన్మధరావు, కో అప్టేడ్ మెంబర్ గా గౌరకల విగ్నేష్ మరియు దున్న రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గోవిందపురం మాజీ పి.హెచ్.సి చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపు కొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో గాడి తప్పిన విద్యారంగాన్ని చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే గౌతు శిరీష తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపాన.గోపి, గౌరకల విగ్నేష్, లావేటి శంకరరావు, గొర్లె గణేష్ రత్నాల తుంభనాదం, పాలిన మోహన్ రావు, గుంట సత్యం మెట్ట నారాయణ, పాలిన చంద్రయ్య, పాలవలస వేణు గోపాల్,నక్క రామచంద్ర, పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు, కృష్ణార్జున టీం సభ్యులు, గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐఎస్ సదన్ లో పర్యటించిన ఎమ్మెల్యే



**ఐఎస్ సదన్, ఆగస్ట్ 8 (నిఘా న్యూస్):** యాఖత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ గురువారం కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి, జిహెచ్ఎంసి, జలమండలి విద్యుత్ అధికారులతో కలిసి ఐఎస్ సదన్ డివిజన్ లో పర్యటించారు. బాక్స్ డ్రైన్, నూతన సీసీ రోడ్ల పనులు, ఇతర అభివృద్ధి పనులు జాప్యం లేకుండా చూడాలని స్థానికులు ఎమ్మెల్యే ను కోరారు. నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

## వర్షానికి కూలిపోయిన ఇల్లు

### రోడ్డున పడ్డ కుటుంబం

### ఆదుకుంటామని భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మల్కాజిగిరి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ ఓల్డ్ నేరేడ్ మెట్ కు చెందిన శోభన్ ముదిరాజ్ కుటుంబానికి సంబందించిన ఇల్లు ఇటీవల పడిన వర్షానికి పెంకుటిల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వారి నివాసానికి వెళ్లి పరిశీలించి బాధితులకు అండగా ఉంటానని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్ పిట్టల శ్రీనివాస్ బి కే శ్రీనివాస్ జీడి సంపత్ గౌడ్ కొండగౌడ్ నరేందర్ గౌడ్ సంతోష్ రాందాస్ వినోద్ యాదవ్ వైనాల ప్రవీణ్ ఫరీద్ సయ్యద్ మబ్బు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బోనాలు



**ఉప్పల్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల శ్రీ విజయ దుర్గ ఆలయంలో గురువారం ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఆలయాన్ని అత్యంత వైభవంగా ముస్తాబు చేశారు. బోనాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులు సిబ్బంది శ్రీ విజయ దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు పలువురు అధికారులను ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.ఆంజనేయులు, ఈ.ఈ.ఎల్ నాగేందర్ నాయక్, టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ, డి ఈ చందన ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి, డి ఈ నాగమణి, ఏఈ. శ్వేత శ్రీ, రాజ్ కుమార్, టీపీఎస్ సురేష్,వివిధ విభాగాల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మౌలాలి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో డివిజన్ ప్రజలకు మొక్కలు పంచారు. ఫస్ట్ ఫేజ్ వద్ద పెద్ద నాలలో వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిసి ముకుంద రెడ్డి, ఈ.ఈ. హరిలాల్, డీ.ఈ. రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, నాయకులు మధు ముదిరాజ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, అంజయ్య, జైపాల్, పూస రమేష్, శివ, అర్జున్, అంజి, గడియారం రామకృష్ణ, దుర్గారెడ్డి, బాలయ్య గౌడ్, చారి, రమేష్, కుమార్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలిదిండి రామరాజుకు ఘన సన్మానం



**నల్లకుంట, ఆగస్ట్ 7 (నిఘా న్యూస్):** గత 35 సంవత్సరాలుగా సమాజ సేవలో భాగస్వామ్యులైన గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు కలిదిండి రామరాజుకు ఘన సన్మానం జరిగింది. వాసవి ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో నల్లకుంట గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆయనను శాలువా పూల మాలలతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్. లక్ష్మణ్ మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా కలిదిండి రామరాజు ఫిదా విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇవ్వడం, అన్నదానాలు చేయడం ద్వారా సమాజ సేవలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి ఆర్ట్స్ థియేటర్ అధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్, బ్యాంక్ మేనేజర్ గాజర్ల నగధర్,ఉపాధ్యక్షుడు మారం సురేష్ బాబు,బొమ్మిడి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత



**ముస్తాబాద్, ఆగస్ట్ 8 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముక్కకృష్ణ అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. మృతుడు కృష్ణ 2009-10 బ్యాచ్ సంవత్సరం పదవ తరగతి వరకు చదివిన తోటి స్నేహితులు కృష్ణ అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. స్నేహితులను చూసి కంటతడి పెట్టిన కుటుంబ సభ్యులను ఓదార్చారు.తమ వంతుగా 16 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కృష్ణ తండ్రి ముక్క మల్లయ్యకు అందజేశారు.మా మిత్రులలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**సిద్దిపేట, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలో రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన కుంచెం నితిన్, రోడ్డు ప్రమాదంలో గాయపపడడంతో గురువారం అతని కుటుంబానికి నలపై తొమ్మిది వేల ఐదు వందల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ సీఎం ఆర్ఎఫ్ సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నగర్ బీఆరెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోడెల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యూ ఐ సిద్దిపేట జిల్లా కర్యదర్శులు కుంచెం రవి,కొమ్ము భాను చందు పాల్గొన్నారు.

## రోడ్డుపై వరి నాట్లతో గ్రామస్తుల నిరసన



**సిద్దిపేట, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కేంద్రంలోని గ్రామానికే ప్రధాన రహదారి, ఇక్కడ ప్రతి ఆదివారం కూరగాయల సంత ఏర్పాటైయ్యేది. ఇక్కడ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఎంతోమంది రైతులు తాము పండించిన కూరగాయలను, వార వారం ఇక్కడేవిక్రయించేది అలాంటిది గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతంగా గత సంవత్సరం క్రితం నిలిచి పోవడంతో చుట్టుపక్కల గ్రామాల రైతుల ఉపాధి కోల్పోవడమే కాకుండా, మురుగు నీరు అంత రోడ్డుపై చేరి పాదాచారు నడవలేని స్థితిలో ఇబ్బందికరంగా ఉందని గురువారం ఇదే గ్రామానికి చెందిన అంబటి బాలచందర్ గౌడ్ తుప్పుడు స్వామి భైరోజు నర్సింహాచారి మంతెన నాగార్జున మంచాల యాదగిరి చెన్న రమేష్ తిప్పారంహరీష్ గౌడ్ తుపాకుల శేఖర్, మంచాల బాలకిషన్ మంచాల మల్లేశం పలువురు కలిసి రోడ్డుపై వరినాట్లను వేశారు.

## కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రోటరీ క్లబ్



**వలిగొండ, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** భువనగిరి పట్టణ కేంద్రంలో రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో సీనియర్ రొటీరియన్ చిలుకూరి వెంకట్ రెడ్డి, బొమ్మాయిపల్లి సౌజన్యంతో బొమ్మాయిపల్లి మహిళలకు రూ. 45 వేల విలువ గల 10 కుట్టుమిషన్లను 10 పదిమంది మహిళలకు అందజేసిన డా.ఎంపల్ల బుచ్చి రెడ్డి చైర్మన్, న్యూ క్లబ్స్ జోన్ 3, ఎంపల్ల వెంకట్ రెడ్డి అసిస్టెంట్ గవర్నర్, ఎండి హనీఫ్ మేమాన్ అధ్యక్షులు ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దం జ్ఞాన ప్రకాష్ రెడ్డి చైర్మన్, ఇంటర్ క్లబ్ జోన్ 3, కోశాధికారి గుమ్మల మల్లేశం, డైరెక్టర్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు జనార్దన్, గ్రామస్తులు రామచంద్రయ్య, లబ్ధిదారులు మహిళలు పాల్గొన్నారు.

# ఫక్కీరా రెడ్డికి.. నామినేటెడ్ పదవి ఖాయమేనా !


### ఆశతో ఎదురు చూస్తున్న అభిమానులు కార్యకర్తలు



**కొలిమిగుండ్ల, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు ఐవి. పక్కీరా రెడ్డికి నామినేటెడ్ పదవులలో ఈసారైనా పెద్దాయనకు జిల్లాలో కీలకమైన పదవి దక్కేనా, ఒకవేళ పదవి దక్కితే అది ఎలాంటి పదవి వరిస్తుందోనని పెద్దాయన అభిమానులు కార్యకర్తలు ఆలోచనలో పడ్డారు. బనగానపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి సీనియర్ నాయకుడైన ఐవీ. పక్కీరా రెడ్డి, అంటే తెలియని వారు ఉండరు. ఐ.వి.పక్కీరారెడ్డిని నియోజకవర్గంలో పెద్దాయనగా అందరూ భావిస్తూ గౌరవిస్తూ పిలుస్తూ ఉంటారు. పెద్దాయన ఐవి పక్కీరా రెడ్డికి సుదీర్ఘ రాజకీయమైన అనుభవం ఉంది. నియోజకవర్గంలో రాజకీయంగా మంచిపట్టు ఉన్న నాయకుడు అని అందరూ భావిస్తుంటారు. గతంలో కర్రా సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే ఎన్నికల్లో మూడుసార్లు మద్దతు ఇచ్చి ఎమ్మెల్యేగా కర్రా సుబ్బారెడ్డిని మూడుసార్లు గెలిపించిన ఘనత ఒక్క ఐవీ. పక్కరా రెడ్డికే దక్కిందని, ఆ తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లో ఐ వి. పక్కిరా రెడ్డికి సమీప బంధువైన బిసి జనార్దన్ రెడ్డికి ఆ ఎన్నికల్లో మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించారు. మళ్లీ 2019 ఎన్నికల్లో బీసీ జనార్దన్ రెడ్డి ఓటమి చెందిన కూడా ఐ వి పక్కిరా రెడ్డి ఎక్కడ కుమిలి పోకుండా ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొని తమ కార్యకర్తలను కాపాడుకుంటూ తిరిగి మళ్లీ 2024 ఎన్నికల్లో బీసీ జనార్దన్ రెడ్డిని 25 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి ఐ వి.పక్కిరా రెడ్డి తన పంతం నెగ్గించుకున్నారని రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే ప్రస్తుతం ఏపీలో టిడిపి అధికారంలోకి రావడంతో పార్టీ కోసం పనిచేసిన వారికే నామినేటెడ్ పదవులు పంపిణీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుండబద్దలు కొట్టి చెబుతున్నారు. టిడిపి సీనియర్ నాయకుడు ఐవి పక్కిరా రెడ్డికి జిల్లా స్థాయిలో కీలకమైన పదవి ఈసారైనా లభిస్తుందా లేదా అని ఆయన అభిమానులు కార్యకర్తలు సుదీర్ఘంగా చర్చించుకుంటున్నారు. ఐ వి పకీరారెడ్డికి రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీప బంధువు కావడంతో ఆయన మద్దతు ఐ వి. పక్కిరారెడ్డికి సంపూర్ణంగా ఉండడంతో ఈసారి ఎలాగైనా టిడిపి సీనియర్ నాయకుడైన ఐవీ పక్కిరారెడ్డికి నామినేటెడ్ పదవులలో కీలకమైన పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని,నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కోరారు.

# నేడు కోటి పడగల నాగదేవత జాతర

### జాతరకు భారీగా తరలి రానున్న భక్తజనం



**సిద్దిపేట, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** కోరి కొలిచిన వారి భక్తులకు కోరిన వరాలు తీర్చే కల్పవల్లి, కొంగు బంగారాన్నిచ్చే కోటి పడగల నాగదేవత, మహోత్సవ జాతరను శ్రావణ మాసం నాగుల పంచమి పర్వదినం సందర్భంగా సిద్దిపేట కేంద్రంలోని గాడిచర్లపల్లి వద్ద కొలువై ఉన్న కోటి పడగల సంతాన నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తెల్లవారు జామున అమ్మవారికి బోనాల సమర్పన ప్రత్యేక అభిషేకాలు కుంకుమార్చన, అఖండ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయంలో కొలువై ఉన్న నాగలోక రక్షకుడు అయిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహిస్తారు. కొలువుదీరిన కోటి పడగల సంతాన నాగదేవతకు ప్రతి ఏటా శ్రావణమాసం నాగుల పంచమి సందర్భంగ నాగమ్మ జాతర'ను ఘనంగా నిర్వహించడం అనవాయతీగా వస్తుంది. ఆలయ వ్యవస్థాపకులు కంకణాల దశరథం స్వామి ఆధ్వర్యంలో నాగమ్మ జాతర కోసం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ జాతరకు సిద్దిపేట జిల్లాతో పాటు హైదరాబాద్ సిరిసిల్ల వరంగల్ కరీంనగర్ నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, నిర్మల్, అదిలాబాద్ జిల్లాల నుంచి అలాగే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి నాగదేవత దర్శనం కోసం భక్తులు వేలాదిగా తరలి రానున్నారు.ఈ నేపథ్యంలో కోటీ పడగల సంతాన నాగ దేవత ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పెద్ద సంఖ్యలో జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ వ్యవస్థాపకులు కంకణాల దశరథం స్వామి తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు





### పెదపూడి మండలం సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

కాకినాడ/పెదపూడి ఆగస్టు 8 (నిఘా న్యూస్): కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం మండలం పెదపూడి ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైకాపా జడ్పిటిసి వేపకాయల వెంకటలక్ష్మి వెంకటరమణ, ఎంపీపీ కేత తులసి శ్రీనివాస్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించి అన్ని పార్టీల ఎంపీటీసీలు రామకృష్ణారెడ్డికి అభినందనలు తెలియజేశారు. అనంతరం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలనలో సంక్షేమం తప్ప అభివృద్ధి పట్టించుకోలేదని అందుకే ఇప్పుడు మా ప్రభుత్వం లో ముందుగా నియోజకవర్గంలోని ప్రతి రైతుకు నీరు అందించే దిశగా ఉపాధి హామీ కూలీల సహాయం కూడా తీసుకుని వంటకాలవల్లనే పూడికలు తీయడంతో మొదలుపెట్టి రోడ్లు ఆధునీకరణ దిశగా అనేక ప్రయత్నాలు చేయడం జరుగుతుందని పార్టీల కతీతంగా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ఎంపీటీసీలు జడ్పీటీసీ పెదపూడి మండలంలోని సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ లో10 కోట్లతో ఆసుపత్రి భవన నిర్మాణం

### డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ వెల్లడి



**తాండూరు, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిని సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చడం జరిగిందని డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. రోగులకు వైద్య సేవలు అందించడానికి ఇంకా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సౌకర్యాలే ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. పర్యవేక్షణలో భాగంగా డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ బషీరాబాద్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి పర్యటించి డాక్టర్ ప్రవీణ్ గౌడ్, డాక్టర్ శ్రీధర్ గౌడ్, ఆయుష్ వైద్యులు సురేష్ తో కలిసి ఆస్పత్రిలోని భర్తీ రోగుల చికిత్స విభాగంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను రోగులతో అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, నర్సింగ్ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వర్షాకాలం కొనసాగుతుంది కావున, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి 10 కోట్లు మంజూరయ్యాయని, టెండర్ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. నూతన సామాజిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం అయినా తర్వాత రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మత్తు పనులకు గురైంది కావున. మరమ్మత్తులు చేయడానికి అవసరమగు నిధుల కోసం కలెక్టర్ తో కోరడం జరుగుతుందని వివరించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం త్వరలో నిర్మాణం పూర్తి అయి, రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ లు, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

# ఉమ్మాయిపల్లి నుండి.. తాడిపత్రికి బస్సు సర్వీస్ ప్రారంభం




**కొలిమిగుండ్ల, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని ఉమ్మాయిపల్లి, గ్రామం నుండి తాడిపత్రి పట్టణానికి నూతనంగా బస్సు సర్వీసును టిడిపి సీనియర్ నాయకుడు ఐ.వి.పక్కిరా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు, విద్యార్థులతో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఉమ్మాయిపల్లి వాయ అబ్దుల్లాపురం, కోరుమాను పల్లె, ఊరు చింతల సజ్జలదిన్నె మీదుగా తాడిపత్రి పట్టణానికి బస్సు చేరుకుంటుందని టిడిపి సీనియర్ నాయకుడు ఐ వి. పక్కీరారెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు పులి ప్రకాష్ రెడ్డి, టిడిపి నాయకులు, ఇటిక్యాల బాలిరెడ్డి, శివప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, మారం పుల్లారెడ్డి, అంకిరెడ్డిపల్లె రవి ప్రకాశ్ రెడ్డి, అంబటి జయలక్ష్మి రెడ్డి, వివేక్ రెడ్డి, కామినీ భాస్కర్ రెడ్డి, చిన్నారెడ్డి,ఉలువల నరసింహులు, కలవటాల నాయుడు, నంద్యాల ప్రసాద్, రామ్మోహన్ నాయక్, నరసింహారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, ఇంకా తదితర నాయకులు గ్రామ ప్రజలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు




**లోకేశ్వరం, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం నుంచి ఎరువులు అందుబాటులో ఉంటాయని గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సిరిపురం రత్నాకర్ రావు,ఒక ప్రకటనలో తెలిపారు. కావాల్సిన రైతులు ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకని కార్యాలయానికి రావాలని కోరారు.

## డ్రైవర్ల సమస్యలపై మంత్రికి టిఎన్టియుసి విజ్ఞప్తి



**మంగళగిరి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిఎన్టియుసి అధ్యక్షులు రఘురామరాజు ఆదేశాలనుసారం వెహికల్ డిపో మెకానిక్ ల సమస్యలపై డ్రైవర్స్ క్లీనర్ ల సమస్యలపై మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, విఎంసి వెహికల్ డిపో కార్మికుల సమస్యలపై మంగళగిరి తెలుగుదేశం పార్టీ ఆపిసులో మంత్రికి వివరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానంటూ హామీ ఇవ్వడం జరిగినది. ఇందుకుగాను విఎంసి వెహికల్ డిపో మెకానిక్స్ డ్రైవర్లు మున్సిపల్ మంత్రి నారాయణ, మాజీ మంత్రి జవహర్ కి, టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, టిఎన్టియుసి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి భూమి పూజ



**వలిగొండ, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి సహకారంతో 21 ఫీట్ల భారీ ఆంజనేయస్వామి విగ్రహానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్,భిమనబోయిన బిక్షపతి,సింగిల్ విండో వైస్ చైర్మన్ జడిగే బిక్షపతి,మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఉప సర్పంచ్ నరసింహ,మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి,మాజీ పాల సంఘం చైర్మన్ సత్తయ్య,ముత్యాలు, ఎల్లయ్య, మల్లయ్య, నరసింహ, మహేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడద నివారణకు చర్యలు



**మేడ్చల్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో వీధి కుక్కల బెడద నివారణ కార్యక్రమం చేపట్టిన కమీషనర్ బట్టు నాగిరెడ్డి,కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ.ఈ సందర్భంగా కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ ఎనిమల్ బర్త్ కంట్రోల్,ఆంటీ రెబ్బీస్ ప్రొగ్రాం ఫర్ స్ట్రీట్ డాగ్స్ వారి సహకారంతో మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కుక్కలను పట్టుకెళ్ళినారు. బ్లూ క్రాస్ టీం వారితో కమీషనర్ బట్టు నాగిరెడ్డి చర్చించి త్వరత్వరగా అన్ని వార్డులో ఉన్న వీధి కుక్కలను పట్టుకెళ్ళాలని ఆదేశించడం జరిగినది.ఈ కార్యక్రమం లో మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి,23వ వార్డు ఆఫీసర్ పవన్,ఆర్పీ అనిత,మున్సిపల్ సిబ్బంది, మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుగా తైలి మధు



**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 8 (నిఘా న్యూస్):** ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుగా తైలి మధు ఎన్నికయ్యారు. అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభ లో అబ్దుల్లాపూర్ మెట్టు మండల పార్టీ అనుబంధ సంఘ సభ్యుడిగా జిల్లా అధ్యక్షులుగా యువ నాయకుడు తైలి మధును, ఇద్దరు సభ్యులను ఆఫీస్ బేరర్స్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ మండల పార్టీ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్మాణ బాధ్యులకు, జిల్లా పార్టీకీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన తైలి మధు కృతజ్ఞతలు తెలిపారు.



మాజీ ఎంపి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నంది ఎల్లయ్య కు కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఐదు సార్లు సిద్దిపేట ఎంపి, నియోజక వర్గం నుండి లోక సభకు (6 వ, 7వ, 9వ,10వ, 11వ,) లోకసభ కు ఎన్నికైనారు. ఒకసారి నాగర్ కర్నూలు నుండి లోక సభకు ఎన్నికైన్నాడు. నంది ఎల్లయ్య పేద మాదిగ కుటుంబంలో పుట్టి ప్రజలకు ఎంతో సేవ చేశారు. ఈ సందర్భంగా పిసిసి డెలిగేట్ సీనియర్ నాయకులు ఆర్.చంద్ర శేఖర్, షేక్ ఆఫ్సర్, ఆల్వాల్ పట్టణ కాంగ్రెస్ నాయ కులు సిఎల్ యాదగిరి, శివ శంఖర్ వై.నరసింగ్ రావు సంతో ష్ కుమార్ నివాళులు అర్పించారు.

*–అల్వాల్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):*

## జహీరాబాద్ ఎంపీ జన్మదిన వేడుకలు



**కంగ్టి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన కంగ్టిలోని సుభాష్ చంద్రబోస్ చౌక్ వద్ద కంగ్టి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా లోండే నర్సింలు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మారుతి రెడ్డి, కంగ్టి గ్రామ అధ్యక్షుడు చంద్ర రెడ్డి, మాజీ చైర్మన్ మనోజ్ పాటిల్ షెట్కార్ శెంకు మాజీ సర్పంచ్ శివాజీ బసి రెడ్డి, సిద్ధేశ్వర చైర్మన్ వెంకన్న సెట్,సీనియర్ దళిత నాయకులు శంకర్, కుపెదర్ రెడ్డి , చెన్న బసప్ప, పట్నే సంతోష్, భూమా రెడ్డి, శ్రీనివాస్ అలుగుల సాయిలు నర్సింలు బర్దపూర్ సంతోష్ మెండే సంతోష్ విజయ్ కుమార్ మోగులప్ప దేవిదాస్ హజీ, విఠల్, స్వామిదాస్, సంగ్రామ్ సార్ నాగూర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. వేడుకల అనంతరం కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

### మెడికల్ ఆఫీసర్ తేజస్విని



**లోకేశ్వరం, ఆగష్టు 8 (నిఘా న్యూస్):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ తేజస్విని సూచించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలం ప్రారంభమైనందున వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సల్మాన్ రాజ్, పంచాయతీ కార్యదర్శి గంధం వినయ్ సాయి,అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి




**విశాఖపట్నం, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని అఖిల భారత లాయర్ల యూనియన్ డిమాండ్ చేసింది. గురువారం విశాఖలోని ప్రకాశరావుపేటలో గల జిల్లా కోర్టు వద్ద నిరసన ప్రదర్శన చేశారు. అఖిల భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ.రామాంజనేయ రావు మాట్లాడుతూ కొత్త చట్టాలను పౌర హక్కులు హరించే విధంగా ఉన్నాయన్నారు.

# శ్రీ మూలస్థన ఎల్లమ్మ ఆలయంలో చండీ హెూమం

### సాంప్రదాయ దుస్తులతో యాగశాలకు చేరుకున్న ఎమ్మెల్యే దంపతులు





**చంద్రగిరి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** అమ్మలను కన్న అమ్మ, ముగ్గురు అమ్మలను కన్న మూలపుటమ్మ చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ పునః నూతన ఆలయ యంత్ర శిఖర ప్రతిష్ట సహిత శత చండీ సహిత సహస్ర కలశాభిషేక మహెూత్సవంలో రెండవ రోజైన గురువారం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమైంది. రుత్వికులు పుణ్యాహావచనం చేసి, పంచ గవ్య మండపారాధన నిర్వహించారు. నూతన ఆలయంలో వాస్తు దోష నివారణకు వాస్తు పూజ, వాస్తు హెూమం చేశారు. వేదమంత్రాలతో చండీ హెూమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు సాంప్రదాయ దుస్తులతో పాల్గొన్నారు. వేద పండితులు ఎమ్మెల్యే దంపతులచే సంకల్పం చెప్పించారు. సాయంకాలం 4.30 గంటలకు సహస్ర కలశ మండప ఆరాధన గావించారు. యాగశాల అర్చన చేశారు. యాగ శాలలో స్థాపించిన పంచ కుండలములు శలాంగ దేవతా హెూమాలు మూర్తి హెూమాలు, కళా హెూమాలు శాంతి హెూమాలు జరిపించారు. అంగ ప్రత్యంగ హెూమాలు వేదమంత్రాలతో నిర్వహించారు. మహా కుంభాభిషేకంలో శిఖర స్థాపితం చేయనున్న యంత్రాలకు ప్రత్యేక పూజలు చేశారు.కర్పూర నీరాజన మంత్ర పుష్పములు సమర్పించారు. చతుర్వేద స్వస్తి ఆశీర్వచనాలు గావించారు. తీర్థ ప్రసాదాలు వినియోగించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, నాయకులు కంకణ దారులై సాంప్రదాయ దుస్తులలో పాల్గొన్నారు. కుంబాభిషేకం మహెూత్సవం సందర్భంగా ఆలయ ఆవరణంను నానా విధ పరిమళ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వివిధ శాఖల వారు చక్కటి ఏర్పాట్లు చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. పోలీస్ వారు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలను పరివేక్షించారు. నేడు యంత్ర శిఖర ప్రతిష్ట శ్రీ మూలస్థానం ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం యంత్ర శిఖర స్థాపిత మహా కుంభాభిషేకం ఎంతో వైభవంగా నిర్వహించనున్నారు. మూల మంత్ర హెూమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించనున్నారు. భక్తులు సాంప్రదాయ వస్త్రధారణతో కంకణదారులై ఈ మహా కుంభాభిషేక మహెూత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛదనం, పచ్చదనంతోనే ఆరోగ్యం



### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

**తాండూరుం, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** స్వచ్ఛదనం, పచ్చదనంతోనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని గొటిగా ఖుర్దు గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా నవలగా గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి హాజరై గొటిగ ఖుర్దూ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ విద్య వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వివరించారు. అనంతరం నవలగా గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నవలగా గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరుగుతుందని సూచించారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణం, తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, తహసీల్దార్ వై. వెంకటయ్య, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ జలాలుద్దీన్, పి హెచ్ ఎన్ ఎలిబిజెత్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకూడదు

### ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించండి

### పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



**పలమనేరు, అగస్టు 8 (నిఘా న్యూస్):** పలమనేరు పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఆయన మున్సిపల్ డిఈ పుష్పగిరి నాయక్, ఏఈ రూపేష్ లతో తాగునీటి అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో ఏ ఏ ప్రాంతాల నుంచి నీటిని తరలిస్తున్నారని, నీటి కొరత ఏర్పడకుండా తీసుకోవలసిన అంశాలపై చర్చించారు. ప్రధానంగా గంగన్న శిరస్సు ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే పట్టణానికి శాశ్వత నీటి పరిష్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారుఅప్పటిదాకా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సమస్య తలెత్తుకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ కిరణ్ కుమార్, ఖాజా పీర్, మదన్ మోహన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలి: ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి





**పలమనేరు, అగస్టు 8 (నిఘా న్యూస్):** పాఠశాలల అభివృద్ధికి విద్యా కమిటీ సభ్యులు తోడ్పడాలని పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ఆ మేరకు కొత్తగా ఏర్పాటు అయిన పాఠశాల విద్యా కమిటీ సభ్యులు గురువారం సాయంత్రం స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఆయన్ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో విద్యార్థులు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం విద్యా కమిటీల ఏర్పాటు చేసిందన్నారు. పాఠశాలలలోని విద్యార్థుల ఉత్తీర్ణతతో పాటు మౌలిక సదుపాయాలు విద్యా ప్రమాణాల పెంపులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులకు సహకరించాలని సూచించారు. అనంతరం మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు కమిటీ సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, ఈశ్వర్ గౌడ్, సోమశేఖర్, నాగభూషణం రాము విశ్వనాథ్ కోదండ, జనార్ధన్ శబరీష్ తదితరులున్నారు.

## పాఠశాల విద్యాకమిటీ నూతన కార్యవర్గం




**పలమనేరు, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పలమనేరు నియోజకవర్గ పరిధి పెద్దపంజాణి మండలం కోగిలేరు గ్రామ పంచాయతీ సెక్రటరీ మహేష్, అధ్యక్షతన ఎంపీ యు పి యాజమాన్య కమిటీ చైర్మన్ గా అంకెం ధనంజయ, వైస్ చైర్మన్ ఎం.అరుణ లతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి యూపి స్కూల్ హెచ్ ఎం.ఆర్ లోకేష్, తో పాటు ఉపాధ్యాయులు శారదాంబ,శారద. నాగవేణి, నవ్య. మాజీ సర్పంచ్ కె.శివయ్య, బందిల సుబ్రమణ్యం.మంజునాథ్,జి శ్రీనివాసులు. పైడిపాటి రాజారెడ్డి. గాలేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీకి చెంచు బాబుకు ఘనంగా వీడ్కోలు




**తిరుపతి, అగస్టు 8 (నిఘా న్యూస్):** టాస్క్ ఫోర్సు డీఎస్పీగా పని చేసిన జి.చెంచుబాబుకు బదిలీ కావడంతో టాస్క్ ఫోర్సు అధికారులు, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. గురువారం రాత్రి టాస్క్ ఫోర్సు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్, అధికారుల తరుపున దుశ్శాలువ కప్పి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ నాయుడుపేట సబ్ డివిజన్ డీఎస్పీగా వెళుతున్న చెంచుబాబును అభినందించారు. టాస్క్ ఫోర్సులో ఆయన సాంకేతిక పరంగా కేసులను లోతుగా పరిశీలించే విధానాన్ని అవలంబించారని తెలిపారు. ఆపరేషన్ టీమ్ లను క్రమబద్ధీకరించి, ఎర్రచందనం స్మగ్లర్లను అడ్డుకోవడానికి దోహదపడ్డారని తెలిపారు. డీఎస్పీ చెంచుబాబు మాట్లాడుతూ టాస్క్ ఫోర్సు కు తాను వచ్చిన తరువాత సాంకేతికతంగా చేపట్టాల్సిన విధానాలను క్రమబద్ధీకరించానని అన్నారు. ఆపరేషన్లలో తీసుకోవాల్సిన చర్యలు గురించి, స్మగ్లర్ల ఉనికిని కనుగొనేందుకు చేపట్టాల్సిన అంశాలను టీమ్ లకు వివరించానని తెలిపారు. ఈ సందర్భంగా ఎసీఎఫ్ శ్రీనివాస్, ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులు, కృపానంద, సీఐలు శ్రీనివాసులు, సురేష్ కుమార్ లతో పాటు ఆర్ఎస్ఐలు ప్రసంగించారు.

### నేడు నాగుల పంచమి..

# నాగ పంచమి పూజలతో విశేష ఫలితాలు

**లోకేశ్వరం, ఆగష్టు 8 (నిఘా న్యూస్):** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నాగుల పంచమి పర్వదినం. అత్యంత భక్తి భావంతో నాగదేవతను పూజించే శుభదినం.ప్రతి సంవత్సరం అత్యంత పవిత్రమైన నాగుల పంచమి పర్వదినాన్ని శ్రావణ మాసంలో శుద్ధ పంచమి రోజున నిర్వహిస్తారు. దీనినే గరుడ పంచమిగా కూడా జరుపుకుంటారు. ఇక ఈ సంవత్సరం ఆగష్టు 9 మధ్యాహ్నం 3.28 గంటలకు నాగ పంచమి వేడుకలు ప్రారంభమై ఆగష్టు 12, మధ్యాహ్నం 1.44 గంటలకు నాగుల పంచమి సమయం ముగుస్తుంది.నాగ పంచమి సందర్భంగా ముఖ్యంగా ప్రముఖ శైవ క్షేత్రాలు భక్తులతో సందడిగా మారాయి.శ్రావణ శుక్రవారం నాగుల పంచమి రావటం విశేషం,ఈ సంవత్సరం పవిత్రమైన శ్రావణ శుక్రవారం నాగుల పంచమి రావడం కూడా విశేషంగా చెబుతారు. మనదేశ సంస్కృతిలో నాగ దేవతకు పూజలు చేసే విధానం సాంప్రదాయంగా అనాదిగా ఆచారంలో ఉంది. నిత్యం పూజించే నారాయణుడి శేష శయనుడి పర్వమే ఈ నాగ పంచమి అని చెప్తారు. శివుడి మెడలో అలంకారమైన నాగదేవతను ఈ రోజు హిందువులు పూజిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, నాగ దేవతతో పాటు శివుడిని ఆరాధించడం వలన ప్రతి ఒక్కరి జీవితంలో అన్ని సమస్యలు తొలగిపోతాయి. వివిధ నమ్మకాలు పురాణాల కారణంగా నాగదేవత కూడా మన దేశంలో పూజింపబడుతోంది. అనేకపురాణాలు సర్పాలతో మనకున్న సంబంధాన్ని చెప్తున్నాయి,పౌరాణిక పుస్తకాలు సర్పాలతో మహాభారతం,స్కంద పురాణం,నారద పురాణం, రామాయణం వంటి వివిధ పౌరాణిక పుస్తకాలు సర్పాలతో మనకున్న సంబంధంపై అనేక కథలను వివరించాయి. నాగ పంచమి రోజున పాములను పూజించడం వలన భక్తులకు మంచి అదృష్టం, శ్రేయస్సు కలుగుతుందని గరుడ పురాణం పేర్కొంది. శివుడితో పాటు, కృష్ణుడు కూడా సర్పాలతో సంబంధం ఉన్న అనేక కథల ద్వారా హిందువులకు తెలుసు. శ్రీకృష్ణుడిని చంపడానికి కాంస కాళియా అనే సర్పాన్ని పంపినట్లు హిందూ పురాణాలు చెబుతున్నాయి. కృష్ణుడు ఆ సర్పాన్ని ఓడించడమే కాకుండా దాని పడగపై నిలబడి వేణువు వాయించాడు.ఆ ఘట్టం అందరి మనస్సులో నిలిచిపోయిన ఘట్టంగా చెప్తారు. దేశ వ్యాప్తంగా నాగ పంచమి వేడుకలు .. మహారాష్ట్రలో ప్రత్యేకం నాగ పంచమిని దేశవ్యాప్తంగా జరుపుకున్నప్పటికీ, మహారాష్ట్రలో ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. ముంబై సమీపంలోని బత్తీస్ శిరాల గ్రామం నాగ పంచమి వేడుకలకు ప్రసిద్ధి చెందింది. కాల సర్ప దోషంతో బాధపడుతున్న వ్యక్తులు, నాగ పంచమి రోజున నాగ దేవతను ఆరాధిస్తే వారు ప్రతికూల ప్రభావాల నుండి విముక్తి పొందే అవకాశం ఉందని నమ్ముతారు. నాగ పంచమి సర్వ శుభాలను కలిగిస్తుందని, నాగ దోషాలను తొలగిస్తుందని ఒక ప్రగాఢ విశ్వాసం,నాగుల పంచమి పూజా విధానం. ఇదిలా ఉంటే నాగ పంచమి రోజున ముందుగా ఇల్లు శుభ్రం చేసుకుని తలంటు స్నానం చేసి పూజలు నిర్వహిస్తారు. దగ్గరలో ఉన్న పుట్ట వద్దకు వెళ్లి పసుపు, కుంకుమ, గంధంతో పూజాధికాలు నిర్వహిస్తారు.





దీపం వెలిగించి, అగరవత్తులు వెలిగించి నాగదేవతను మనసులో స్మరించుకుని భక్తిగా నమస్కరిస్తారు. కొందరు నాగ దేవత పుట్ట వద్ద నైవేద్యంగా పాలు పోస్తారు. నువ్వులను నైవేద్యంగా సమర్పిస్తారు. ఉపవాస దీక్ష చేస్తారు. కొందరు తమ సన్నిహితులకు ఈ రోజు భోజనం పెడతారు. నాగుల పంచమి నాడు పూజలు చేస్తే సర్వ శుభాలు మన సంస్కృతిలో భాగంగా మన జీవనంలో భాగమైన సర్పాలను పూజించిన వారికి ఎలాంటి కష్టాలు రావని చెప్తారు. నాగ దేవతను పూజించినవారికి ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని సవ్యంగా అనుకూలంగా ఉండేలా నాగదేవతలు దీవిస్తారని ప్రగాఢంగా విశ్వసిస్తారు భక్తులు. అందుకే నాగ పంచమి రోజున ప్రముఖ ఆలయాలన్నీ భక్తజన కోటితో కిటకిటలాడతాయి. అత్యంత భక్తిభావంతో,ఉపవాస దీక్షతో నాగదేవతను భక్తులు పూజిస్తారు.

# వక్ఫ్ సవరణ బిల్లుపై పార్లమెంటులో రగడ

- బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమి
- అంగీకరించేది లేదన్న ఎంఐఎం
- జెసిసికి పంపుతున్నట్లు మంత్రి కిరణ్ రిజు వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 8 (నిఘా న్యూస్):** వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లు గురువారం లోక్‌సభ ముందుకొచ్చింది. దీనిపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీని పంపుతామని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడిరచారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా కిరణ్ రిజిజు గురువారం దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై సభలో చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా విపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్రంపై ధ్వజమెత్తారు. ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, మతపరమైన విభజనకు దారితీస్తుందని కాంగ్రెస్ దీన్ని ఖండిరచింది. ముస్లింల హక్కుల్ని లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనిని తాము అంగీకరించేదే లేదని విపక్ష నేతలు భగ్గుమన్నారు. అయితే, విపక్షాల ఆరోపణలను కిరణ్ రిజిజు తోసిపుచ్చారు. సచార్ కమిటీ నివేదిక మేరకు బిల్లును రూపొందించాం. బిల్లుపై దేశవ్యాప్తంగా సంప్రదింపులు జరిపాం. దీని వల్ల మతపరమైన స్వేచ్ఛకు ఆటంకం ఉండదు. ఇతరుల హక్కులను హరిస్తుందనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఇప్పటివరకు హక్కులు పొందని వారికి దీంతో ప్రయోజనం చేకూరుతుంది. వక్ఫ్ బోర్డులను మాఫియా ఆక్రమించిందని చాలా మంది ఎంపీలు చెప్పారు. కొందరు ఎంపీలు వ్యక్తిగతంగా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని పార్టీలు సిద్ధాంతపరంగా మద్దతు ఇవ్వలేమని చెప్పాయి. వక్ఫ్ బోర్డులో వివిధ మతాల సభ్యులుండాలని మేం చెప్పట్లేదు. పార్లమెంట్ సభ్యుడు మాత్రం బోర్డులో ఉండాలంటున్నాం అని కేంద్రమంత్రి వివరించారు. అయితే, విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నట్లు రిజిజు వెల్లడిరచారు. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసే విధంగా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈ మేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. కొత్త బిల్లు అమలులోకి వస్తే జిల్లా కలెక్టర్లు రూపొందించిన వాస్తవ అంచనా విలువల మేర వక్ఫ్ బోర్డులు తమ ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. భాజపా సర్కారు ఎప్పట్నుంచో ఈ సవరణల గురించి ఆలోచిస్తోందని, ఇది సరైన నిర్ణయం కాదని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇదివరకే ఈ బిల్లును వ్యతిరేకించింది. ఈక్రమంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై పార్లమెంట్ లో చర్చ సందర్భంగా రచ్చ రచ్చ అయింది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రతిపక్ష ఇండియా కూటమి వ్యతిరేకించింది. వక్ఫ్ బోర్డులో కేంద్రం జోక్యంపై ఎంఐఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేంద్రం చేసిన సవరణలను ఇండియా కూటమి సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో వక్ఫ్ బోర్డును బిల్లును జేపీసీకి అప్పగించింది కేంద్రం. వక్ఫ్ (సవరణ) బిల్లు 2024 ఆస్తి నిర్వహణపై వక్ఫ్ బోర్డుల అధికారాన్ని పరిమితం చేయడం, ప్రభుత్వ పర్యవేక్షణను పెంచడం ఈ సవరణ బిల్లు లక్ష్యం. మూల్యాంకనం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వక్ఫ్ ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేయాలి. చట్టం ప్రారంభానికి ముందు లేదా తర్వాత వక్ఫ్ ఆస్తులుగా గుర్తించిన ప్రభుత్వ ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగా పరిగణించబడవు. జిల్లా కలెక్టర్ ఆస్తి వక్ఫ్ లేదా ప్రభుత్వ భూమి అని నిర్ణయిస్తారు, వారి నిర్ణయం అంతిమంగా ఉంటుంది. కలెక్టర్ రెవెన్యూ రికార్డులను అప్‌డేట్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తారు. కలెక్టర్ నివేదిక అందే వరకు వక్ఫ్ ఆస్తులను గుర్తించరు. వక్ఫ్ బోర్డు నిర్ణయాలకు సంబంధించిన వివాదాలు ఇప్పుడు హైకోర్టులను ఆశ్రయించవచ్చు. మౌఖిక ప్రకటనల ఆధారంగా ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించే నిబంధనలను బిల్లు తొలగిస్తుంది. కంటో్రలర్, ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా లేదా నియమించబడిన అధికారులచే నియమించబడిన ఆడిటర్లచే వక్ఫ్ ఆస్తుల ఆడిట్‌లను ఆదేశించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ , రాష్ట్ర బోర్డులలో మహిళా ప్రాతినిధ్యం ఉండేలా సవరణలు కూడా కోరుతున్నాయి. 1995 నాటి వక్ఫ్ బోర్డుల చట్టానికి కేందప్రభుత్వం ప్రతిపాదించిన మార్పులు రాజకీయ చర్చకు దారితీశాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం ముస్లిం సమాజం వారి భూమి, ఆస్తులు , మతపరమైన వ్యవహారాలను నిర్వహించే స్వేచ్ఛ నుండి తొలగించడానికి ఈ సవరణలు తీసుకొస్తున్నారని అని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వక్ఫ్ బోర్డులను నియంత్రించాల్సిన అవసరం ఉందని ముస్లిం సమాజమే కోరుకుంటుందని అధికార ఎన్‌డిఎ వాదిస్తోంది. వక్ఫ్ ఆస్తి అనేది ఒక దస్తావేజు ద్వారా దేవుని పేరు విరీద ధార్మిక ప్రయోజనాల కోసం అంకితం చేయబడిన స్థిరాస్తులను సూచిస్తుంది. ఇది అధికారిక డాక్యుమెంటేషన్‌కు ముందు నాటిది కావడంతో చాలా కాలం పాటు ఉపయోగించిన ఆస్తులను కూడా వక్ఫ్ ఆస్తులుగా పరిగణించవచ్చు. ఈ ఆస్తులు పబ్లిక్ ధార్మిక ప్రయోజనాల కోసం లేదా ఒక వ్యక్తి వారసులకు ప్రైవేట్ ప్రయోజనం కోసం కేటాయించబడతాయి. వక్ఫ్ ఆస్తులు బదిలీ చేయబడవు. భగవంతుని పేరు విరీద శాశ్వతంగా ఉంచబడతాయి. ఆదాయం సాధారణంగా విద్యా సంస్థలు, శ్మశానవాటికలు, మసీదులు, ఆశ్రయాలకు నిధులు సమకూరుస్తుంది. అనేక మంది ముస్లింలకు ప్రయోజనం చేకూరుస్తుంది.

## పాఠశాల సమస్యలను పరిష్కరించండి

### ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి



**తాండూరు, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండలం పరిధిలోని గొట్టిగా ఖుర్దు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి తో కోరారు. పాఠశాలకు ఐదు కంప్యూటర్లు సమకూర్చాలని, అదేవిధంగా పాఠశాల ప్రహరీ గోడ మరమ్మతులకు గురైంది కావున. ప్రహరీ గోడ నిర్మాణం, పాఠశాల ఆవరణలో మైదానం చదును చేసి విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి మైదానాన్ని అందుబాటులోకి తేవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. దీంతో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## రేవంత్ రెడ్డి సోదరుడికి తుమ్మల శుభాకాంక్షలు



**పటాన్ చెరు, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డికి అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం జన్మదినం సందర్భంగా తిరుపతి రెడ్డికి పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం- పచ్చదనంపై అవగాహన



**పెబ్బేరు, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** పెబ్బేరు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం పెబ్బేరు మండలం సూగురు గ్రామంలో ప్రత్యేక అధికారి నాగేంద్రం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ్మానాయుడు,రామ్ లక్ష్మణ్,మండగిరి రాముడు, అయ్యలు, కురుమూర్తి,రాజు,నరేష్ అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ



**పెద్దపల్లి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన రామిని తిరుపతక్క మరియు సిరికొండ సాంబయ్య ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోశాల సదానందం, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపిటిసి పొట్యాల మొండయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జిన్నా రామచంద్ర రెడ్డి, రామిడి సమ్మిరెడ్డి, ఉయ్యాల రవీందర్, బుర్కా తిరుపతి పుప్పాల రవీందర్ కెక్కర తిరుపతి ఉయ్యాల శ్రీధర్ మూల పోశాలు ఉయ్యాల పోశాలు, బొంగోని లింగయ్య, పచ్చిక శివారెడ్డి, పుల్లూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం..

## ఖమ్మం రూరల్ మండలంలో 169 మందికి లబ్ధి






### గణేష్ నగర్ లో తీజ్ సంబరాల్లో పాల్గొన్న శీనన్న

ఖమ్మం, ఆగస్టు 8 (నిఘా న్యూస్): అనారోగ్య సమస్యలతో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్యచికిత్స పొందిన పేదవారికి ఆర్థిక తోడ్పాటునిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పంపిణీ చేశారు. గురువారం ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 169 మంది లబ్ధిదారులకు రామ్ లీలా ఫంక్షన్ హాల్లో రూ. 50లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకోసమే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తున్నానుని అన్నారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని, గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు నిధులు విడుదల చేయకుండా బీఆర్ఎస్ సర్కారు తాత్సారం చేసిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అలా ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో పెండింగ లో ఉన్న ఫైళ్లకు కూడా నిధులు మంజూరు చేసి. చెక్కులను అందజేస్తున్నామని అన్నారు. తీజ్..జోష్: స్థానిక సాయి గణేష్ నగర్ లో గురువారం రాత్రి నిర్వహించిన బంజారాల తీజ్ వేడుకలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. కాసేపు వారితో కలిసి సాంప్రదాయబద్ధంగా కోలాటమాడి అందరిలో జోష్ నింపారు. బంజారాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు రామ్మూర్తి నాయక్, భుజంగ రెడ్డి, వీరారెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, రవి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్ టు సిద్దిపేట.. రైల్వే లైన్ ఏర్పాటు చేయండి

### రైల్వే మంత్రికి మెదక్ ఎంపీ విజ్ఞప్తి



**సంగారెడ్డి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని బిజెపి తెలంగాణ ఎంపీలు పేర్కొన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ మల్కాజ్ గిరి ఎంపి ఈటల కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్విని వైష్ణవ్ కలిసి తెల్లాపూర్ నుంచి సిద్దిపేట వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. తెల్లపూర్ నుంచి సిద్దిపేట వరకు రైల్వే సర్వే పూర్తయినదని పేర్కొన్నారు. వెంటనే రైల్వే లైన్ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. చేగుంట దగ్గర అర్ ఓ బి నిర్మించాలని రైల్వే మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ రైల్వ్ లైన్ తోపాటు పటాన్ చేరు నుంచి సంగారెడ్డి వయా జోగిపేట మెదక్ లైన్ త్వరగా పనులు పరంభించాలని పేర్కొన్నారు. మెదక్ రామయపేట వరకు లైన్ విస్తరించాలని తెలిపారు.రైల్వే లైన్ త్వరిత గతిన పూర్తి చేస్తే యువత ఉద్యోగాలు పరిసరాల ప్రాంతాలు ఆర్థిక ప్రగతిని సాదిస్తాయని తెలిపారు. విద్యా వైద్య రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పడుతాయని తెలిపారు. కేంద్ర రైల్వే శాఖామంత్రి సానుకులతను వ్యక్తం చేశారన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి కృషి

### ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు చంద్రశేఖర్



**రామచంద్రాపురం, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్ అన్నారు. రామచంద్రాపురం మండలం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ సమావేశం గురువారం సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు తమ కనీస డిమాండ్లు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పై అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగస్తులు అందరూ సంఘటితంగా తమ కనీస డిమాండ్లు సాధించేందుకు ముందుకు సాగాలని అన్నారు. జనరల్ బాడీ సమావేశాన్ని కార్పొరేటర్ పుష్ప, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్, రామచంద్రాపురం మండల అధ్యక్షులు శంకరం గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి రాములు, నాయకులు బసవేశ్వర్, బక్కారెడ్డి, శంకర్, బస్వరాజు, శంకర్, రామచందర్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ



**మధిర, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** ఈ నెల 13న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, హైదరాబాద్ లో చేపడుతున్న ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీకి మాదిగలంతా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశాల పాల్గొన్న సునీల్ మాదిగ మాట్లాడుతూ,30 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా మాదిగ ఉప కులాల ప్రజలను ఏకం చేసి, ఢిల్లీ నడిబొడ్డున దండోరా మోగించి,అలుపెరుగని పోరాటం చేసి,సుప్రీంకోర్టు ద్వారా న్యాయ ఫలితాన్ని అందించిన మందకృష్ణ మాదిగ ఈ నెల 13 హైదరాబాద్ వస్తున్న సందర్భంగా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నందున ఖమ్మం జిల్లా నుండి మాదిగలంతా ఈ విజయోత్సవ ర్యాలీకి హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ నా అధ్యక్షుడు ఊటుకూరు రత్నాకర్ మాదిగ,మధిర మండల అధ్యక్షులు కొండూరు రాజేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సును ఢీకొట్టిన ఆటో





**పెబ్బేరు, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** ఆగి ఉన్న పాఠశాల బస్సును ట్రాలీ ఆటో ఢీ కొట్టిన సంఘటన పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం సమీపంలో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం. కర్నూల్ వెట్కపు వెళ్తున్న ట్రాలీ ఆటో పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న మాంటిస్సోరి ప్రవేట్ పాఠశాల బస్సును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పాఠశాల విద్యార్థులకు చిన్న చిన్న గాయాలు కాగా ఆటో నడుపుతున్న డ్రైవర్ వెంకటేష్ తో పాటు మహేంద్ర,గురుస్వామి ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నేషనల్ హైవే అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు డోన్ కు సంబంధించిన వారిగా సమాచారం. ఈ సంఘటనపై ఫిర్యాదు తీసుకొని దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పెద్దపల్లిం, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో, కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో ఆఫీసు ముందు గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారమవ్వలేదని అన్నారు. సిఐటియు నేతలు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు అంబాల లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామగల సురేష్, కోశాధికారి చెప్పాల మహేష్, ఉపాధ్యక్షులు కలవేన గట్టయ్య, ఎండి గౌసుద్దీన్, మెట్టు లక్ష్మి నర్సు, పాల అంజయ్య, నేల కొమరయ్య, రాజ మల్లు, ఏ రాములు, బెజ్జాల రాజయ్య, బెజ్జాల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి



**విశాఖపట్నం, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. రవీంద్రుని విగ్రహానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్యకే. సీతామాణిక్యం పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు రవీంద్రుని జీవితంలోని ముఖ్య ఘట్టాలని తెలియజేశారు.

## జపాన్‌ను వణికించిన భూకంపం

### సునావిరీ హెచ్చరికలు జారీ

**టోక్యో, ఆగస్ట్ 8 (నిఘా న్యూస్):** జపాన్‌ను భారీ భూకంపం వణికించింది. దీంతో సునావిరీ హెచ్చరికలు జారీ చేశారు. గురువారం దక్షిణ తీర ప్రాంతంలో క్యుషు ద్వీపం సవిరీపంలో ఇది సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 7.1గా నమోద్కెందని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడిరచింది. 30 కి.విరీ. లోతులో భూకంప కేంద్రం నమోద్కెందని తెలిపింది. దాంతో అధికారులు సునావిరీ హెచ్చరికలు జారీ చేశారు. క్యుషు, దగ్గర్లోని షికోకు ద్వీపాన్ని ఒక విరీటరు ఎత్తుతో అలలు తాకొచ్చని ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే భూకంపకేంద్రం సవిరీపంలోని విమానాశ్రయం అద్దాలు దెబ్బతిన్నాయని స్థానిక విరీడియా కథనాలు వెల్లడిరచాయి. ఈ ఏడాది మొదటి రోజే జపాన్‌లో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. దానిలో 200 మందిపైగా ప్రాణాలు కోల్పోయారు.



## మోడీని కలిసిన బిజెపి ఎంపీలు

**మల్కాజిగిరి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ని కలిసిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ ,కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు. ఈ సందర్భంగా మోడీకి నూలు పోగు దండతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఎంపీలు కోరుతూ రాష్ట్ర సమస్యల గురించి, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానితో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు.

## పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయండి

### జీహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన కార్పొరేటర్ రాజలక్ష్మి



**మల్కాజిగిరి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ పరిధి పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం డివిజన్ కార్పొరేటర్ రాజలక్ష్మి జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని కలిశారు. కాకతీయ నగర్ మేయిన్ రోడ్డు పనులకు శాంక్షన్ ఇవ్వాలని, శివ నగర్ బాక్స్ డ్రైన్, టెలికాం కాలనీ, సూర్య నగర్, ఎన్ బి హెచ్ కాలనీ పెండింగ్ పనులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫైల్స్ కు బడ్జెట్ ఇవ్వాలని కార్పొరేటర్ ఈ సందర్భంగా కమిషనర్ ను కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి సురేష్, శ్రీకాంత్ యాదవ్ తది తరులు ఉన్నారు.

## కొడవలితో కాలనీలో స్వైర విహారం

### అరెస్టు చేసిన పోలీసులు



**వలిగొండ, ఆగస్టు 8(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో కొబ్బరి బోండ కొట్టే కత్తితో స్వైర్య విహారం చేసిన ధ్యానబోయిన నాగేష్ తండ్రి వెంకటేశం వలిగొండ కాలనీలో కొబ్బరికాయలు కోసే కత్తిని చేతిలో పట్టుకొని కాలనీలోని రోడ్లపై అరుపులతో తిరుగుతున్నాడు. బిగర్గా అరుపులతో తిరుగుతున్న వాడిని అడగగా మీకెందుకు అని ఫిర్యాదుదారుడు అడిగాడు అంతలో ఆ వ్యక్తి నీకెందురా అని నానా దుర్భాషలాడుతూ అతని కత్తితో చంపడానికి ప్రయత్నించాడని ఫిర్యాదు దారుడు బత్తిని అయోధ్య తండ్రి రామస్వామి వలిగొండ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అగంతకున్ని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి అతని చట్టరీత్యా చర్య తీసుకొని రిమాండ్ పంపడం జరిగిందని స్థానిక ఎస్సై డి. మహేందర్ లాల్ తెలిపారు.

# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తేవాలి

- న్యాయవాద దంపతులపై పోలీసులు దాడి దారుణం
- సీఐ, ఎస్ఐలపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** తమ క్లయింట్ కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం అత్యంత దారుణమని తెలంగాణ అడ్వకేట్ జీఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 5న జనగామలో తమ క్లయింట్ కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన న్యాయవాదులు అమృతరావు, కవిత దంపతులపై పోలీసుల దాడిని ఖండిస్తూ న్యాయవాదుల సంఘాల ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం రంగారెడ్డి కోర్టు వద్ద తెలంగాణ రాష్ట్ర కోర్టు విధులను బహిష్కరించి రోడ్డుపై బైఠాయించి భారీ ధర్నా, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులిగారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాద దంపతులైన అమృతరావు, కవితపై పోలీసుల దుశ్చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి దాడులకు పాల్పడిన సీఐ, ఎస్ఐలపై కఠిన చర్యలు తీసుకొని న్యాయవాదులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, కార్యదర్శి జి.కృష్ణ, ప్రదీప్, నరేష్, హరీష్ రెడ్డి, మీనాక్షి, కిరణ్ కుమారి, దీపారెడ్డి, రూప, జూనియర్, సీనియర్ న్యావాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కబ్జాల పాలవుతున్న చెరువులు కుంటలు

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సిపిఎం నేతలు



**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్ట్ 8(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో చెరువులు కుంటలు వాగులను కబ్జాదారుల నుండి రక్షించి కబ్జాకు గురవుతున్నా పట్టించుకోని ఇరిగేషన్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు సిపిఎం నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాలలో ఉన్న చెరువులు కుంటలు వాగులు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ లలో నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నా ఇరిగేషన్ అధికారులు తమకు పట్టనట్టు ఉంటున్నారని అన్నారు. కబ్జాలకు గురవుతున్న చెరువులు, కుంటలు వాగులపైన ఎవరైనా ఫిర్యాదు చేస్తే కబ్జాదారుల పైన కేసు పెట్టాము అని చెప్పి చూసి చూడనట్లుగా ఉండటం వలన మండలంలోని చెరువులు, కుంటలు కబ్జాకు గురవుతున్నాయి. పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం గ్రామంలో గాలికుంట, జంగారెడ్డి కుంట, తట్టికానా చెరువు, ఊర చెరువు పెద్దఅంబర్ పేట గ్రామంలో ఈదుల చెరువు కారా?నా కుంట పసుమామల రాంచెరువు పోచమ్మ చెరువు లష్కర్ గూడ బైరం ఖాన్ చెరువు, తారమాతిపేట పోల్కమ్మ చెరువు, గంజోని కుంట ఇలా మండలంలో కొన్ని చెరువులు , కుంటలను కబ్జాదారులు నామరూపాలు లేకుండా చేసి ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్లాట్లు చేసి అమ్ముతున్నారు. బండరావిరాల గ్రామంలో కొత్త చెరువులో కంకర మిషన్ నిర్మాణం చేసినా ఎవరు పట్టించు కోవడం లేదు. ఇలా మండలంలో చాలా చెరువులు అన్యాక్రాంతమైపోతున్నాయని కొన్ని మాత్రమే మీ దృష్టికి తీసుకొస్తున్నామని అన్నారు. కావున మండలంలో కబ్జాకు గురవుతున్న చెరువులను , కుంటలను విచారణ చేసి తగు చర్యలు తీసుకొని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మేడిపల్లి శ్రీశైలం, గుండె శివ తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడి భార్యపై అత్యాచార యత్నం

### కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిన పోలీసులు



తమ్ముడి భార్యపై బావ అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటనపై గురువారం పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేశారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన వివాహితపై తన భర్త అన్న వడ్డే కురుమూర్తి అత్యాచారానికి యత్నించాడు.

**పెబ్బేరు, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** భార్య చనిపోయిందని అన్న వడ్డే కురుమూర్తి అతని ఇద్దరు పిల్లలను ఆదరించి తనతో పాటు ఆదరించిన దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదుచేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.



### చంద్రబాబు కోసం...

## మొక్కులు చెల్లించు కున్న బెంగుళూరు ఆంధ్రులు

### మామండూరు వద్ద ఎమ్మెల్యే పులివర్తి నాని సంఘీభావం

**తిరుపతి, ఆగస్టు 8(నిఘా న్యూస్):** 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టాలని అప్పుడే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బెంగుళూరు చిక్కల్ సంద్ర అబ్బయ్య నాయుడు స్టూడియోలో స్థిరపడిన ఆంధ్రులు తిరుమలకు కాలినడకన చేరుకుని దర్శనం చేసుకుంటామని మొక్కుకున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అత్యధిక సీట్లు సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో మొక్కులు చెల్లించుకునేందుకు కాలినడకన బెంగళూరు చిక్కల్ సంద్ర అబ్బయ్య నాయుడు స్టూడియోలో స్థిరపడిన 58 మంది ఆంధ్రులు శుక్రవారం బయలు దేరారు. ఈ రోజుకీ ఏడు రోజులుగా వీరి ప్రయాణం కొనసాగుతూ ఉంది. మా మండూరు సమీపంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాదచారులతో కలిసి మాట్లాడారు. పాదచారులు ఎమ్మెల్యేతో ఫోటోలు దిగారు. నడక మార్గంలో గాని, తిరుమల కొండపై గానీ ఏటువంటి అవసరం ఉన్న ఫోను చేయాలని పాదచారులకు ఎమ్మెల్యే తెలిపారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడండి




తాండూరు బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం

**తాండూరు, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ పరిధిలోని గొల్ల చెరువులో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని, అదేవిధంగా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని సంబంధిత ప్రభుత్వ అధికారులు ఈ ఖబ్జా విధానాన్ని ఆపాలని, లేనియెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తాండూరు పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు కలిసి ఆర్డీవో కార్యాలయానికి పర్యటించి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయానికి పర్యటించి తహసీల్దార్ కు, మున్సిపల్ కార్యాలయానికి పర్యటించి కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తాండూరు బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు అంతారం లలిత, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, మంతటి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్ కుమార్, కార్యదర్శులు బిచ్చప్ప, చందు, జిల్లా ఎస్సీ మొర్చ అధ్యక్షులు శ్రీకాంత్, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు తాండ్ర నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో 500 పడకలు

- ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి
- వైద్య వృత్తిలో జవాబు దారి తనం వుండాలి
- మంత్రి దామోదర రాజనరసింహ



**సంగారెడ్డి, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రిలలో ప్రతి పౌరునికి నాణ్యత తో కూడిన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఒపి వైద్య వార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్యం సేవలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కాలేజి పనులపై అరా తీశారు. పెడింగ్ పనులపై త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మెడికల్ కాలేజీ విద్యార్థులతో ముఖముఖి నిర్వహించారు. విద్యార్థులు వైద్య సేవలపై పృశ్నించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య వైద్య సేవలకు సంగారెడ్డి కేంద్ర ఆసుపత్రి గుండెకాయ లాంటిదనీ పేర్కొన్నారు. జిల్లానలుమూల ఉచిత వైద్య సేవలు పొందుతారని తెలిపారు. దవాఖానా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్య వృత్తి పవిత్ర మైనదని వైద్యులలో జవాబు దారి తనం కలిగి ఉండాలన్నారు. ప్రైవేటు దవాఖానాలు మెడికల్ చట్టాలను తప్పక పాటించాలన్నారు. మెడిసిన్ స్టాక్ రూమ్ లో డయాలసిస్ సెంటర్ ని మంత్రి పరిశీలించారు.

నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అధ్యాపకులతో మేడికోలతో సమావేశం నిర్వహించారు. రోగులతో సమిష్టిగా కలిసిపోతూ వైద్య వృత్తికి న్యాయం చేయాలని సూచించారు. వైద్య విద్యార్థులు తెలంగాణలో ప్రతి పేదవానికి, జబ్బు పడ్డ ప్రతి పౌరునికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్యం అందించడమే ప్రధాన కర్తవ్యంగా భావించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రైవేటు దవాఖానాలు ఇష్టారాజ్యంగా వైద్యం చేయకుండా మెడికల్ చట్టాలను పాటించాలని పేర్కొన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ దవాఖానాలో వైద్యం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ దవఖానాలో అనుభవం గల వైద్యులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

డయాలసిస్ బెడ్లు పెంచాలని రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దవఖాన ఆవరణలో పెండింగ్‌లో ఉన్న హాస్టల్ భవనాలను,అసంపూర్తిగా ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే కేంద్ర ఆసుపత్రిని 500 పడకల ఆసుపత్రిగా మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు ట్రైనీ కలెక్టర్ మనోజ్ టిజిఐఐసి చైర్మన్ నిర్మల రెడ్డి, మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి ఆర్‌డిఓ వసంత కుమారి డి ఏం ఈ డా.ఎన్.వాణి, జిజిహెచ్ సూపరెంటెండెంట్ డా.అనిల్ జిఏంసి ప్రిన్సిపాల్ డా.సుధా, డిఏంహెచ్ఓ డా.గాయత్రీ టిపిసిసి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com